ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Office: Three Lines—72126

ఉదయం

ఎడిటర్ : గోరా శాస్త్రి

సంపుటి : 17 సంచిక 218 * సికింద్రాబాద్ 11-5-1977 బుధవారం * 6 పేజీలు 30 పైసలు

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాలమ్ (240 సె. మీ వరకు) సెం.మీ. రు. 6/-
కంట్రాక్టు (250 సె. మీ 12 నెలలు) " రు. 4/-
ప్రాస్పెక్టస్ లు సెమినార్ మీటింగ్స్, వర్క్ నోటీసు, టెండర్ నోటీసులకు " రు. 3/-
కైర్యిన్ స్పేస్ " రు. 7/-
కాలమ్ పానల్ రు. 40/-
కంట్రాక్టు (26పానల్స్ × 12నెలలు) పానల్ రు. 30/-

బి. జి. ఎస్. సర్క్యులేషన్ వాటా 20%
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్.

ఆంధ్రభూమి చందా రేట్లు

	మనీఆర్డర్‌ద్వారా రూ. పై	పోస్టుద్వారా రూ. పై	మామూలుద్వారా రూ. పై
నెలకు	9-20	9-80	10-40
3 నెలలకు	27-60	29-00	31-00
6 నెలలకు	55-20	57-00	61-00
సంవత్సరానికి	110-40	112-00	120-00

పత్రికాలయం సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 10, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3, ఆం. ప్ర.

113930

విశాఖలోనే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం

కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ముఖ్యమంత్రి వెంగళరావు వెల్లడి

హైదరాబాద్, మే 10 (సమాచార్)

విశాఖపట్టణంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం ప్రతిపాదనను స్వస్తి చెప్పడం కానీ, దానిని విశాఖ నుండి మరో చోటుకు తరలించడం కాని జరుగదని కేంద్ర ఉక్కు మంత్రి శ్రీ బిజుపట్నాయక్ నేడు హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ఢిల్లీలో శ్రీ బిజు పట్నాయక్‌తో మాట్లాడినప్పుడు ఈ హామీ లభించినది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ప్రగతిని అనితీ చేయడానికై శ్రీ బిజు పట్నాయక్ వచ్చే నెలాఖరులో విశాఖ పట్టణం వస్తున్నారనీ తాను ఇవ్వాళ ఢిల్లీకి ఫోనుచేసి శ్రీ పట్నాయక్‌తో మాట్లాడానని శ్రీ వెంగళరావు నేడు సచివాలయంలో విలేకరులకు చెప్పారు.

శ్రీ పట్నాయక్ ఇంతకుముందు తన కొత్త లేఖద్వారా విశాఖఉక్కు కర్మాగారం వివరాలు పంపమని కోరారనీ ఆ వివరాలన్నీ తాను పంపించానని శ్రీ వెంగళరావు చెప్పారు.

ఉక్కుఫ్యాక్టరీ విషయంలో నెలకొన్న సందేహాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ బిజుపట్నాయక్‌కు నేడు ఫోన్‌లో మాట్లాడినప్పుడు తాను వివరించానని నిర్మాణం పని చురుగ్గా సాగవలసిన అవసరాన్ని గూర్చి నన్ను చెప్పాననీ శ్రీ వెంగళరావు చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో తాను చెప్పినదానిని అన్నగా అర్థం చేసుకున్నారనీ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖ నుండి తరలించే యోచన కానీ, నిర్మాణానికి స్వస్తి చెప్పే యోచన కాని లేనేలేదని శ్రీ పట్నాయక్ స్పష్టం చేసినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం సత్వరం సాగాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన సాగించాలని ప్రజాసమాఖ్య నిర్ణయించినది. ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో పత్రికలలో వస్తున్న వార్తల పట్ల రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథయ్యగారి ఆందోళన వ్యక్తం చేసారు.

1971 లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేసారు.

అహమదాబాద్ మేయర్‌గా జనతా అభ్యర్థి ఎన్నిక

అహమదాబాద్, మే 10

జనతాపార్టీ అభ్యర్థి శ్రీ త్రివేదానందజోషి నేడు అహమదాబాద్ మేయర్‌గా ఎన్నికైనారు. అయనకు 58 ఓట్లు వచ్చాయి. 48 మంది కాంగ్రెస్ సభ్యులు ఓటు వేయలేదు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం వాయిదా పడే సూచన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఈనెల 23వ తేదీన ప్రారంభం కావలసి ఉన్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు అసెంబ్లీ ఎన్నికలు ముగిసేవరకు వాయిదా పడవచ్చునని తెలుస్తున్నది.

ఈ ఎన్నికలు జూన్ రెండవ వారం వరకు ముగిసినవి అప్పటి నుండి సమావేశాలు జరపాలన్న ఒక ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయమై ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఒకటి రెండు రోజులలో ఏదీ ఖరారు చేయవచ్చు.

పార్లమెంటు సమావేశాల తేదీలను ఒకసారి నిర్ణయించిన తర్వాత తిరిగి మార్చడం ఇదే మొదటిసారి. ప్రస్తుత తేదీలను మంత్రివర్గం నిర్ణయించిన తర్వాత రాష్ట్రపతి అమోదించాడం జరిగింది. ఇప్పుడు దానిని మార్చి మళ్ళీ ఆయన ఆమోదం పొందవలసి ఉంటుంది.

ఈనెల 31న ప్రవేశ పెట్టాలని కోరిన 1977-78 బడ్జెట్‌ను, ఇక వచ్చేనెల 17న ప్రవేశపెడతారు.

జె. పి. ఆరోగ్యం

పీటీఐ, మే 10 (సమాచార్)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు నేడు సన్నటి జ్వరమొచ్చిందని ఆయనకు ఆపరేషన్ చేసిన డాక్టర్లు చెప్పారు.

ఆయన నేడు కొంచెంసేపు విశ్రాంతి తీసుకున్నారు. జ్వరంలేదు. నేడు రక్తపరీక్ష చికిత్స జరిగింది.

మంగళవారంనాడు రవీంద్ర భారతిలో ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ సహనాయి కచేరి సందర్భంలో రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ ప్రసంగిస్తున్న దృశ్యం.

పదిరాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాలలో జూన్ 10 నుండి విధానసభ ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 10

దేశంలో పది రాష్ట్రాలు, ఢిల్లీ, మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లోనూ రెండు కేంద్రపాలిత ప్రాంతాలలో జూన్ 10 నుండి 14వ తేదీ వరకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

ఒరిస్సా, హిమాచల్‌ప్రదేశ్:
జూన్ 10వ తేదీ శుక్రవారం
పంజాబ్, హర్యానా, ఢిల్లీ:
జూన్ 12వ తేదీ ఆదివారం
పాండిచేరి:
జూన్ 14వ తేదీ మంగళవారం
మధ్యప్రదేశ్, రాజస్థాన్:
జూన్ 10వ తేదీ శుక్రవారం
13వ తేదీ సోమవారం
పశ్చిమ బెంగాల్:
జూన్ 11వ తేదీ శనివారం
14వ తేదీ మంగళవారం
తమిళనాడు:
జూన్ 12వ తేదీ ఆదివారం
14వ తేదీ మంగళవారం
ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో మూడు రోజులు అంటే జూన్ 10, 12, 14 తేదీలలో జరుగుతాయి.

కేంద్రపాలిత ప్రాంతమైన గోవాలో జూన్ 15 పోలింగ్ జరుగుతుంది.

గుజరాత్ విధానసభలోగల 9 స్థానాలకు ఉపఎన్నికలు కూడా జూన్ 10న పోలింగ్ జరుగుతుంది.

ఈ రాష్ట్రాలన్నింటిలోను జూన్ 10 నుండి 14 వ తేదీ మధ్య పోలింగ్ పూర్తవుతుంది.

ఈ కార్యక్రమం ప్రకారం యు.పి., బీహార్ రాష్ట్రాలలో మూడురోజుల పోలింగ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒరిస్సా, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు రోజులు పోలింగ్ జరుగుతుంది. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి, ఢిల్లీ అసెంబ్లీలకు ఒకరోజు పోలింగ్ ఉంటుంది.

పుదుచ్చేరిలో 14న ఎన్నికలు

పుదుచ్చేరి: 30 స్థానాలుగల పుదుచ్చేరి విధానసభకు జూన్ 14వ తేదీన ఎన్నికలు జరుగుతాయని లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ టి.టి. కులకర్ణి నిన్న ఇక్కడ ప్రకటించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరిరోజు ఈ నెల 18 అని, ఆ మరుసటి రోజు స్క్రూటినీ జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ ఈనెల 21 అని అయన చెప్పారు.

పశ్చిమబెంగాల్ విధానసభకు జూన్ 11 న, 14 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ రతిదేవ్‌సేన్‌గుప్తా నిన్న కలకత్తాలో ప్రకటించారు. జూన్ 14 నుండి వోట్ల లెక్కింపు ప్రారంభ మౌతుంది.

మధ్యప్రదేశ్

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీకి జూన్ 10, 13 వ తేదీన ఎన్నికలు జరుగుతాయని నిన్న ఇక్కడి అధికారవర్గాలు వెల్లడించాయి. మే 11 న ఈ మేరకు అధికార ప్రకటన వెలువడుతుంది.

పంజాబ్, హర్యానా విధానసభలకు జూన్ 12 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. గత సార్వత్రిక ఎన్నికల తర్వాత పంజాబ్ అసెంబ్లీ స్థానాలసంఖ్య 104 నుండి 117 కు హర్యానా అసెంబ్లీ స్థానాలసంఖ్య 81 నుండి 90కి పెరిగాయి.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌కు, మిన్సిపల్ కార్పొరేషన్‌కుకూడా వచ్చేనెల 12వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ఢిల్లీ ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎం. జె. దావా నేడు ప్రకటించారు.

శ్రీనగర్: జమ్మూ-కాశ్మీర్ విధానసభ ఎన్నికలు జూన్ ఆఖరులోగాని, జూలై అంతంలోగాని జరుగుతాయని గవర్నర్

(మిగతా 4వ పేజీ 6వ కాలంలో)

కాంగ్రెస్ నుండి రాజీనామాకై భగత్ యోచన

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

కాంగ్రెస్ పార్టీ నుండి తాను రాజీనామా చేసే విషయమై మిత్రులతో చర్చిస్తున్నానని లోకసభ మాజీస్పీకర్ శ్రీ బలరాం భగత్ నేడిక్కడ 'సమాచార్' ప్రతినిధితో చెప్పారు.

లోకసభ ఎన్నికల ఫలితాల నుండి పార్టీ నాయకత్వం పట్ల గుణపాఠాలు నేర్చుకోవలేదని ఆయన అన్నారు.

ఒకవేళ కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లయితే, ఏ పార్టీలో చేరాలన్నదాని గురించి అసెంబ్లీ ఎన్నికల తర్వాత నిర్ణయించుకొనగలనని ఆయన అన్నారు.

అస్సాంను చెందిన మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ బి.ఎన్. శాస్త్రి నేడు కాంగ్రెస్ నుండి రాజీనామా చేసారు.

వెంగళరావు స్థానే కొత్త నాయకునికై అన్వేషణ

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, మే 10

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసన సభాపక్షం మాజీ నాయకుడుగా ఎన్నిక కావడానికి ఇక్కడ సమాలోచనలు, సంప్రదింపులు జరుగుతూ వినిపిస్తున్న పేర్లలో శ్రీ వి. వి. రాజు, శ్రీ పి. వి. నరసింహారావుకూడా ఉన్నారు.

వారుకాక శ్రీయుతులు మహేంద్రనాథ్, శ్రీ జె. చొక్కారావు, శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ రాజారాం, శ్రీ మదన్ మోహన్‌ల పేర్లు కూడా అయా వరుస క్రమంగా వినిపిస్తున్నాయి.

చివరకి ఎవరు ఎన్నికయినా తెలంగాణకు చెందినవ్యక్తి, రెడ్డికులానికి చెందినవారుఅయి ఉండాలని దానిస్తున్నాడు. అయితే ఎన్నిక బ్యాలట్ ద్వారానే జరుగుతుంది.

శ్రీ వెంగళరావు రాజీనామాను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఆమోదించడం లాంచన ప్రాయమైన విషయమని అంటున్నారు.

పోతే, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇతర వ్యవహారాలలో తలమునకలుగా ఉన్నందున పార్టీ కార్యవర్గానికి, కేంద్ర ఎన్నికల సంఘానికి జరిగవలసిన నామినేషన్లు ఒకటి రెండు రోజులు ఆలస్యమయే అవకాశముంది.

చరణ్‌సింగ్ లేఖకు వెంగళరావు సమాధానం

హైదరాబాదు మే 10

రాష్ట్రంలో జరిగిన సభ్యులు కొందరు తనపై చేసిన ఆరోపణలను గూర్చి కేంద్రహోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడుసమాధానం వ్రాశారు.

విలేకరులకు శ్రీ వెంగళరావు నేడీవిషయం చెప్పారు.

కావేరీ ఎక్స్‌ప్రెస్ బోగీలు పట్టాలు తప్పిన సంఘటన

హైదరాబాద్, మే 10 (సమాచార్)

నిన్న సాయంత్రం మద్రాసువెడుతున్న గంగా-కావేరీ ఎక్స్‌ప్రెస్‌కు చెందినలుగురు బోగీలు, ఇంజను విద్రగుంట సమీపంలో పట్టాలు తప్పాయి.

ఎవ్వరూ గాయపడలేదు. మిగతా రైళ్ళు రాక పోకలకు కూడా అంతరాయం కలుగలేదు.

బారువా, సిద్ధార్థశంకర్‌రాయ్ కాంగ్రెస్‌లోకి నడవనున్నారు సూచన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, మే 10

పార్టీ అధ్యక్షుని విషయంలో కాంగ్రెస్ మళ్ళీ రెండుగా చీలిపోగలప్రమాదం ఏర్పడినప్పటికీ మాజీ అధ్యక్షులు శ్రీ బరువా, శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ ప్రభృతులు ఇంత లోపలే పార్టీని విడిచి వెళ్ళకపోవచ్చని తెలుస్తున్నది.

శ్రీ బరువా కొందరు మిత్రులతోకలిసి పార్టీ నుండి నిష్క్రమించగలరని కొన్ని పత్రికలు నేడు ఊహాగానాలు చేసాయి. అయితే సమీప భవిష్యత్తులో వీరు పార్టీ నుండి బయట పడకపోవచ్చునని తాజా పరిస్థితులవలన తెలుస్తున్నది. లోకసభ మాజీ స్పీకర్ శ్రీ బి. ఆర్. భగత్, శ్రీ వాయలార్ రవి, శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్ అనే నలుగురు మాజీ శ్రీమతి గాంధీ మంత్రులు నేడు శ్రీ బరువా నివాసగృహంలో సమావేశమై ఇటీవలి పరిణామాలను సమీక్షించారు. కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నికలలో తమ అభ్యర్థులు పరాజయంపొందిన అంశంపైన శ్రీ సంజయ్‌గాంధీచుట్టూ క్రొత్తగా చేరుతున్నముఠాపట్ల వీరు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేసినప్పటికీ వీరుపార్టీని వదలడానికి మాత్రం వెనుకంజలేస్తున్నారు. ఒకవేళ తాము పార్టీనుండి రాజీనామా చేసిన తమవెనక కార్యకర్తలు ఎవరూ రారపోవచ్చునని, ముఖ్యంగా ఉత్తర రాష్ట్రాలలోని కార్యకర్తలు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అసలు రాకపోవచ్చునని వీరు భయపడుతున్నారు.

ఇదిలా ఉండగా ఉత్తర రాష్ట్రాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఇంకా శ్రీమతి గాంధీ, శ్రీ కరణ్ గాంధీల పూర్తి నిలేయతను కనబడుస్తున్నారు. ఏమైనా ఉన్నా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆర్థికంగానైనా లాభం పొంద

(మిగతా 4వ పేజీ 8వ కాలంలో)

ఎక్సయిజ్ డైరెక్టర్ ఆఫీసులో దొంగసారా వ్యాపారి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మే 10

పాతబస్తీలోని జామ్మేరాత్‌బజార్‌లో నేటి ఉదయం అబ్కారీ సిబ్బంది జరిపిన దాడిలో మరి పదిమందితో పాటు అరెస్టయిన జీవన్ సింగ్ అనే 40 ఏళ్ళ దొంగసారా వ్యాపారి ఎక్సయిజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కార్యాలయంలో మృతి చెందాడు.

దొంగ సారాగి ఉన్నందువల్ల ఈ మరణం సంభవించి ఉండొచ్చని ప్రాథమిక వివరణలో తేలినట్లు అధికారులు చెప్పారు.

నగర పోలీసుల అభ్యర్థన మేరకు హైదరాబాద్ సబ్ డివిజనల్ అధికారి శ్రీ శ్రీనివాసరావు పంచనామా చేసారు. తర్వాత మృతదేహాన్ని శవపరీక్షకు పంపారు.

జూలీపేటకు చెందిన జీవన్‌సింగ్‌ను జామేరాత్ బజారులో దొంగసారా అమ్ముతుండగా అబ్కారీ సిబ్బంది అలీనగర్ పరిసరవాసులతో పాటు అరెస్టు చేసి డైరెక్టర్ కార్యాలయానికి తీసుకువెళ్లారని అక్కడికి వెళ్ళిన కొద్ది సేపటికే ఆయన తలతిరుగుతున్నట్లు చెప్పి పడుకొంటానన్నాడని, తర్వాత కొద్ది నిముషాలకే చనిపోయాడని అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆఫీసులలో ప్రధాని ఫొటోలు పెట్టరాదని ఆదేశం

గ్వాలియర్, మే 10 (సమాచార్)

ప్రభుత్వ కార్యాలయాలలో ప్రధాన మంత్రి ఫొటోలు పెట్టరాదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ఆదేశించారని విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి ఇక్కడ జరిగిన సభలో వెల్లడించారు.

ఒకవేళ ప్రభుత్వ కార్యాలయాలలో ఫొటోలు పెట్టాలని అనుకుంటే కేవలం మహాత్మాగాంధీ ఫొటోలు మాత్రం పెట్టవలసినదని శ్రీ మొరార్జీ ఆదేశించారు.

శక్తి ఆరాధన నియంతృత్వానికి దారి తీస్తుందని మానవ ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ వాజపేయి అన్నారు.

42వ రాజ్యాంగ సవరణ రద్దుకు సంతకాల సేకరణ

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయాలని కోరుతూ కొంతమంది మేధావులు దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు.

'నాటో' కూటమిని శక్తివంతం చేయడానికి కార్టర్ చర్యలు

లండన్, మే 10 (రాయిటర్)

సోవియట్ యూనియన్ సైనికబలం క్రమంగా పెరుగుతున్న దృష్ట్యా 'నాటో' సైనిక కూటమి బలాన్ని పటిష్టం చేయడానికి దీర్ఘకాలిక పథకం ఒకటి అవసరమని అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ అన్నాడు.

ఇక్కడ నేడు ముగిసిన 'నాటో' దేశాల శిఖరాగ్ర సమావేశాలలోపాల్గొంటూ అయన పై మాటలనుచేసారు. 'నాటో' కూటమిలో ప్రస్తుతం 15 దేశాలకు సభ్యత్వం ఉంది.

'నాటో' సుశక్తివంతం చేయడానికి వచ్చే దశాబ్దంలో తీసుకోవలసిన చర్యల గురించి సభ్యదేశాల రక్షణ మంత్రులు ఒక పథకం సిద్ధంచేసి త్వరలో వాషింగ్టన్‌లో జరుగనున్న 'నాటో' సమావేశాలలో ప్రతిపాదించాలని కార్టర్ తన ప్రసంగంలో కోరాడు.

సోవియట్ సైనికశక్తి ఇటీవలి సంవత్సరాలలో బాగా పెరిగిందని అయన అంటూ అందుకు బదులుగా తమ శక్తిని కూడా పెంచుకొనగలమని ప్రకటించాడు. 'నాటో' లోని ఇతర సభ్యదేశాలుకూడా అందుకు ప్రయత్నించగలవన్న ఆశాభావం అయన వ్యక్తపరచాడు.

సమావేశాల అరంభంలో బ్రిటిష్ ప్రధాని జేమ్స్ కాలాహాన్ కూడా ఇంచుమించు ఇదే ధోరణిలో తీవ్రమైన ప్రసంగం చేసాడు.

కరుణానిధిపై చర్య గైకొంటామని చరణ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పైన అతని మంత్రివర్గ సహచరులు పైన సర్కారియా కమిషన్ ఇచ్చిన నివేదిక మేరకు చర్య గైకొనడంలో ప్రభుత్వం వెనుకంజ వేయబోదని కేంద్రహోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు స్పష్టం చేసాడు.

తమిళనాడు శాసన నిర్మాణ వ్యవహారాలపై తిరిగి ఏర్పాటు చేసిన పార్లమెంటు సభ్యుల సంప్రతింపుల సంఘం సభ్యుల ప్రశ్నకు సమాధానమిస్తూ అయనపైవిధంగా అన్నారు. మద్రాసు సెంట్రల్ జైలులో రాజకీయ ఖైదీలను హింసించిన సంఘటనలపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఒక రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తిని నియమించాలనీ నిర్ణయించిందని అయన చెప్పారు.

ఆర్థిక సహకారంపై పారిస్ చర్చలకు వాజపేయి హాజరు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

అంతర్జాతీయ ఆర్థిక సహకారంపై ఈ నెల 30వ తేదీనుండి పారిస్‌లో జరగనున్న సమావేశాలలో పాల్గొనే భారతీయ బృందానికి విదేశాంగ మంత్రి శ్రీ ఎ. బి. వాజపేయి నాయకత్వం వహిస్తారు.

ఆ సమావేశాలలో పారిశ్రామిక దేశాలు, పర్దమాన దేశాలపక్షాన మొత్తం 27 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు.

ఆ సమావేశాల అనంతరం శ్రీ వాజపేయి వచ్చే నెలారంభంలో లండన్‌లో జరిగే కామన్ వెల్త్ ప్రధానుల సమావేశాలకు వెళతారు. లండన్ సమావేశాలకు ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయికూడా హాజరయే అవకాశం ఉంది.

ప్రకటన

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి దిన పత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు ఈ దిగువ పేర్కొనబడినవారు, అయా ఊళ్లలో మా అమ్మకపు ఏజంట్లుగా నియమింపబడినారు.

ఊరు	జిల్లా	పేరు
తాడేపల్లి	గుంటూరు	ఎస్. లక్ష్మీసావిత్రి
బాపట్ల	గుంటూరు	ఎన్. వి. ఎస్. ప్రసాద్

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్

ప్రియమైన పాఠకులకు
విలువైన పత్రిక
ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక
ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్ సంస్థనుంచి
త్వరలో వస్తోంది!

- సైజు పాఠకులకు ఇష్టమైనదే (¼ డెమీ)
- పేజీలు 52
- ముఖచిత్రం ముచ్చటైన ఆఫ్‌సెట్ ప్రింటింగ్
- సీరియల్స్ మీ అభిమాన రచయిత (త్రు) లవి
- కథల్లో కొత్తదనం
- వ్యాసాల్లో వైవిధ్యం
- ప్రతి పేజీలో ప్రత్యేకత
- వెల 75 పైసలే!

వారం వారం వస్తుంది
విడుదల తేదీకై వేచి చూడండి!

గొప్పవేలం అమ్మకం

అమీర్‌పేటలో ప్రభుత్వ దాలికా అప్పర్ ప్రైమరీ పాఠశాల పర్ధ విశాలమైన ప్రాంతంలో గల నూతనంగా డిజైను చేయబడిన నం. 7-1-71/జి (489 చ.గ.) రెండంతస్తుల భవనం అన్నిహంగులతో అమ్మడం జరిగింది. 1977 మే 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వేలంలో స్వాధీనం తీయబడును.

కరీమ్ సేల్స్ ప్రాపర్టీ కార్పొరేషన్
నంగం లాడ్జి. నాంపల్లి, హైదరాబాద్.
ఫోను: 56234

(Khan & Sons)

ఏజంట్లు కావలెను

అర్టిసిల్క్ కార్పెట్లు, కాటన్ కార్పెట్లు, మరియు బెడ్ షీట్లు విక్రయించుటకు కమీషన్ ఏజంట్లు కావలెను. వివరములకు

శివప్రకాష్ టెక్స్‌టైల్స్
రేవాని-698301

R-7128

తిరుమల తిరుపతి దేవస్థానం
యాత్రికులకు
మనవి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ మేనేజిమెంట్‌వారు తిరుమల-తిరుపతి యూనిట్‌కు చెందిన రవాణా కార్మికుల కోర్కెలను అంగీకరించినప్పటికీ వారు ఈ వివాహాల సీజనులో లక్షలాది యాత్రికులకు, భక్తులకు ఎంతో అసౌకర్యాన్ని కల్గిస్తూ సమ్మెను నిర్వహిస్తున్నారు.

* తిరుపతి ట్రాన్స్‌పోర్ట్ యూనిట్‌కే మోటారోడ్‌పై జరుగుతున్నవల్ల కార్పొరేషనుకు ఆర్థికంగా ఎంతో నష్టం కల్గుతోంది. దీనివల్ల ఇతర రెవెన్యూలలో కూడా నష్టం ఏర్పడుతోంది.
* తిరుపతి రవాణా యూనిట్‌కు చెందిన సగటు రవాణా కార్మికుడు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి చెందిన ఇతర కార్మికుని కంటే ఎక్కువ వేతనం పొందుతున్నారు.
* ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కార్మికులు అనుభవిస్తున్న ఇతర సదుపాయాలకంటే తిరుపతి రవాణా యూనిట్‌కు చెందిన కార్మికుడు అనుభవించే సదుపాయాలే ఎక్కువ.
* గత ఒకటిన్నర సంవత్సరాలుగా లక్షలాది యాత్రికుల సంతృప్తి పేరకు కండక్టరు లేకుండా ఈ సర్వీసులు నిర్వహించబడినవి.
* హాల్ రోడ్డు బస్సులపై కండక్టర్ల నియామకంవల్ల కార్పొరేషన్ వారికి ప్రతి యేటా 8 నుండి 10 లక్షల వరకు అదనంగా వ్యయమవుతోంది.

పై కారణాలను పరిశీలిస్తే తిరుపతి రవాణా కార్మికుల సమ్మె న్యాయవస్తుతమైనది కాదు. ఈ పరిస్థితులలో యాత్రికులు 'తిరుమల తిరుపతి'ని దర్శించుటకు అసౌకర్యం కల్గుతోంది. దీనికి కార్పొరేషనువారు ఎంతో చింతిస్తూ సర్వీసులను నిరంతరముగా నిలిపివేయడంవల్ల ఏర్పడిన పరిస్థితులను సానుభూతితో అర్థంచేసుకొని సహకరించవలసినదిగా కోరుతున్నాము.

వీలైనంత త్వరలో సర్వీసులను పునరుద్ధరించుటకు కార్పొరేషన్‌వారు తగినంతగా కృషి చేస్తున్నారు.

ఆర్. ప్రభాకర్ రావు, ఐ.ఎ.ఎస్.
వైస్‌చైర్మన్ అండ్ జనరల్ మేనేజర్,
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ వారిచే
జారీచేయబడినది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పశు సంవర్ధక శాఖ
అసిస్టెంట్ డైరక్టర్ (ఎహెచ్), గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారం, కరీంనగర్

రి-టెండర్ ప్రకటన

నం. 246-సి/77 తేదీ 27-4-77

1977-78 సంవత్సరానికి క్రింద వివరించిన విధంగా గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారం, కరీంనగర్, జిల్లా పార్టీఫారమ్, కరీంనగర్ మరియు షీప్ యూనిట్లకు (అసిస్టెంట్ డైరక్టర్ (ఎహెచ్) క్రింద పశు మరియు కోళ్ళ ఆహారపదార్థాలను సరఫరా చేయుటకు తిరిగి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	ఆహారము పేరు	సుమారుగా కావలసినది మెట్రిక్ టన్నులలో జి.ఎల్.ఎఫ్ కె.ఎస్.ఆర్	డి.పి.ఎఫ్ కె.ఎస్.ఆర్	పి.పి యూనిట్ కె.ఎస్.ఆర్	మొత్తం ఎం. టన్నులలో
1	మొక్కజొన్న	48 000 ఎం.టి	13 000 ఎం.టి	4 000 ఎం.టి	55 000 ఎం.టి
2.	జి. ఎన్. కేక్	38 000 "	8 000 "	4 000 "	50 000 "
3.	వియ్యం తవుడు (పాలిష్)	56 000 "	7 000 "	9 000 "	72 000 "
4.	ఉప్పు	1 500 "	—	—	1.500 "
5.	షెల్ గ్రిట్	—	1 000 "	—	1 000 "

గమనిక:- 1. సంబంధించిన డిపార్ట్‌మెంటల్ సంస్థకు ఎ.ఓ. ఆర్. డెప్టిసివన్‌తో సహా నష్టాయిలు లేట్లను పేర్కొనాలి.

2) అంచనా ఖరీదు:
1. రు. 1 60 000 00 ప్రభుత్వ లైవ్‌స్టాక్ ఫారమ్, కరీంనగర్
2. రు. 35 000 00 జిల్లా పార్టీఫారం, కరీంనగర్
3. రు. 21 000 00 షీప్ యూనిట్ (ఎ.డి. (ఎహెచ్) కరీంనగర్ క్రింద)
2 16.000 00 మొత్తం.

3) కాంట్రాక్టు గడువు:- 1977-78 (బరారు జేసిన నాటినుండి 1978 మార్చి ఆఖరివరకు)
4) టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 10/-.
5) ధరావతు పైకం డిపాజిట్: రు. 10/- మొత్తం బిడ్డులో
6) టెండరు వేయ గడువులో ఇవ్వబడేది మరియు టెండరు స్వీకరించే ఆఖరు తేదీ సమయం: 25-5-1977 మధ్యాహ్నం 3 గంటలు.
7) టెండరు తెరిచే తేదీ సమయం: 25-5-1977 మధ్యాహ్నం 3 గంటలు.

టెండరుఫారాలు పూర్తయినవి. కావలసిన వివరాలైనా అసిస్టెంట్ డైరక్టర్ (ఎహెచ్), గవర్నమెంట్ లైవ్‌స్టాక్ ఫారమ్, కరీంనగర్ కార్యాలయము నుండి పొందవచ్చును. టెండరు ఫారాలను పనిచేయు వేళలోనూ మనియార్డరును పంపి పొందవచ్చును.

పట్టి కారణం చూపకుండా ఏ టెండరు లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు లేక పూర్తిగా/పాక్షికంగా అంగీకరించుటకు మరియు తక్కువ టెండరును అంగీకరించుటకు డైరక్టర్, పశు సంవర్ధక శాఖ, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదువారికి హక్కుగలదు.

అసిస్టెంట్ డైరక్టర్ (ఎహెచ్)
ప్రభుత్వ డైరక్టర్ ఫారమ్
కరీంనగర్.

DIPR 465/ADV1/77

విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్
టెండరు ప్రకటన

"వెస్ట్రన్-5 బెర్త్‌కు 20 టన్నుల మానిక్ క్రేన్ల-పిస్టింగ్‌నకు 27-5-77వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు అనుభవజ్ఞులైన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. (అంచనా వైకం రు. 38 133 00) టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3.00 గంటలకు తెరవబడును. టెండరు డాక్యుమెంట్లు 26-5-77వ తేదీ వరకు కార్యాలయపు పేళ్లో ఇవ్వబడును. వైకము తదుపరి స్వీకరింపబడిన టెండర్లు ఏరిలింపబడవు టెండరుదార్లు ఇట్టి పనులను చేసినట్లుగా ఋజువును పొందుపర్చాలి. టెండరు డాక్యుమెంట్ల నిచ్చుటకు లోబడి వైతే పార్టనర్‌షిప్ డీడ్ సర్టిఫికేట్. టెండరుదార్లు క్రొత్త సాల్వెన్సీ సర్టిఫికేట్. ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ మరియు వరుసబద్ధమైతే పార్టనర్‌షిప్ డీడ్‌ను అందజేయాలి. ఆసక్తిగల టెండరుదార్లు టెండరు డాక్యుమెంట్లను, రు. 50/-లను (ఏభై రూపాయలు మాత్రమే) సైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్ (అర్బోకేషన్ 83)కు చెల్లించి సదరు రసీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎం), విశాఖపట్నం పోర్ట్‌ట్రస్ట్ విశాఖపట్నంకు టెండరుఫారాల నిరఖరాతై అందజేసి పొందవచ్చును. పోస్టులద్వారానైతే రు. 10/-లను అదనంగా చెల్లించిన డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును, టెండరు డాక్యుమెంట్లకై చెల్లించిన వైకం ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

పైన తెల్పినదే గాక ఏ వాయిదా ఎట్టి కారణం చూపకుండా టెండరు కాగితాలను ఇవ్వకుండుటకు హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (మెయింటనెన్స్)కు హక్కుగలదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎం)

విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్
టెండరు ప్రకటన

"డాక్ ఏరియా ఉత్తరపు దిశలో టి-6 పెడ్‌లైన్ మరియు ఫానల్‌లైన్ మధ్య ముక్కోణప్రాంతానికి హార్డ్‌సర్ఫేసింగ్"కు 25-5-77వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీల్డ్ పార్సలో సీల్డు టెండర్లు అనుభవజ్ఞులైన కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. (అంచనా వైకం: రు. 1.18.207/-). టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3 గంటల తదుపరి తెరువబడును. టెండర్లు 24-5-77 తేదీ వరకు కార్యాలయపు పేళ్లో ఇవ్వబడును. వైకము, తేదీ తదుపరి స్వీకరింపబడిన టెండర్లు పరిశీలింపబడవు. టెండరు డాక్యుమెంట్ల నిచ్చుటకు లోబడి వైతే పార్టనర్‌షిప్ సర్టిఫికెట్, టెండరుదార్లు క్రొత్త సాల్వెన్సీ సర్టిఫికేట్, ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌లోబాటుగా ఇట్టి పనులను చేయుటలో తమ అనుభవాన్ని తెలియజేసే ఋజువును జతపర్చి పంపాలి.

ఆసక్తిగల టెండరుదార్లు టెండరు డాక్యుమెంట్లను సైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ ఎకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ వారిచే రు. 75/- (డెబ్బయి అయిదు రూపాయలు మాత్రమే) చెల్లించి పొందిన సదరు రసీదును (అర్బోకేషన్: 83) చీఫ్ ఇంజనీరు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌కు టెండరుఫారాల సరఫరాకై పంపే దరఖాస్తుతో జరపర్చి పంపాలి. పోస్టులు చార్జీలకుగాను అదనంగా రు.10/-లు చెల్లించిన డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. మరియు ఎట్టి పరిస్థితులలోనూ పోస్టులు చార్జీలు వాపసు చేయబడవు.

పైన తెల్పినదే గాక చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌కు ఎట్టి కారణం చూపకుండా ఏ పార్టీకైనా టెండరు కాగితాలను ఇవ్వకుండుటకు హక్కుగలదు.

చీఫ్ ఇంజనీరు

దక్షిణ మధ్య రైల్వే
టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు 26-5-77 వ తేదీ మధ్యాహ్నం 13.00 గంటల వరకు సీల్డు కవర్లలో టెండరుపేపర్‌పై దిగువ సంతకం చేసినవారిచే టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెంబరు	పని పేరు	సుమారు విలువ/ క్వాంటిటీ రు.	డిపాజిట్ చేయవలసిన ధరావతు పైకం రు.
1.	సికింద్రాబాద్ నార్త్ లాలాగూడా, సౌత్ లాలాగూడా, మరియు సీతాఫల్‌మండి వద్దగల రోడ్ క్వార్టర్స్ ప్రాంతంలో 6" వ్యాసంగల బోర్‌వెల్స్ (10) పదింటి ఏర్పాటుకు	1.32,750/-	3,319/-

ఇతర వివరాలు మరియు టెండర్ఫారమ్ రు 10/-ల (పది రూపాయలు మాత్రమే) విలువగల టెండరు ఫారాలను దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుండి 19-5-1977 వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటల వరకు మనియార్డరును పంపి పోస్టు ద్వారానూ మరియు 25-5-1977 తేదీ 13.00 గంటల వరకు స్వయంగానూ పొందవచ్చును. టెండరు ఫారానికి అదనంగా రు 5/-లు (అయిదు రూపాయలు మాత్రమే) పంపినచో వారాలు పోస్టుద్వారా పంపబడును. టెండరు ఫారాలకు చెల్లింపబడిన పైకం వాపసు ఇవ్వబడదు.

డివిజనల్ సూపరింటెండెంట్
(వర్క్స్)
సికింద్రాబాదు

PUB-62/77-78

అభివృద్ధి కార్యక్రమాలకు
సిండికేట్ బ్యాంకు తోడ్పాటు

మణిపాల్, మే 10

దేశాభివృద్ధి కార్యక్రమాలకు సిండికేట్ బ్యాంకు 1976లో విశేషంగా తోడ్పడటమే గాక ఒకకోటి 83 లక్షల రూపాయల వికరలాభాన్ని సంపాదించింది. బ్యాంకు రిజర్వులు నిధులు గత ఏడాదికన్నా 30 లక్షల రూపాయలు పెరిగాయి.

గ్రామాలలో చిన్నపట్టణాలలో పేదలకు దళిత వర్గాలకు సహకరించడానికి 1976లో 78 శాఖలు నెలకొల్పారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను నెలకొల్పారు. రైతుల ఋణాలభారాలు 3లక్షల 20 వేలకు పెరిగాయి. ఋణాల మొత్తం 5వందలకోట్ల రూపాయలకు పెరగడం సిండికేట్ బ్యాంకు చరిత్రలో ఇదే మొదటిసారి. లండనులో తొలిసారిగా విదేశశాఖ ప్రారంభించారు.

రైతులకు లఘుపరిశ్రమలకు, స్వయం ఉపాధి కల్పనకు 223 కోట్ల రూపాయల వరకు ఋణాలిచ్చారు. గిరిజన హరిజన బలహీనవర్గాలకు 73 శాతం స్థానం చారు. వారికోసం మూడేళ్ళ పథకం రూపొందించారు. ఎగుమతులకై ఇచ్చిన ఋణాలు 22 శాతం పెరిగాయి. స్వయం ఉపాధికల్పనకు సిండికేట్‌చేసిన ఖర్చునీయు మైనికృషికి బ్యాంకు చైర్మన్ శ్రీ తి. తె. వాయికి జేసీ అంతర్జాతీయ సంస్థ అవార్డు బహూకరించింది. ఆవాది కల్పనకై 14 కోట్ల రూపాయలు ఋణ సహాయం అందజేసింది. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలలో 170 వ్యవసాయ పరపతి సంఘాలకు ఋణ సహాయంచేసింది. డిపాజిట్లు 154 కోట్లు పెరిగాయి.

తెనాలిలో హరిజన క్రైస్తవులపై అగ్రవర్ణాల దాడి

తెనాలి, మే 10

తెనాలి బజారుసెంటర్‌లో ఈ నెల నాలుగవ తేదీన అగ్రవర్ణాల వారు గొర్రెమ్మ తదు నాళ్ళ సందర్భంలో హరిజన క్రైస్తవులపై రాళ్ళతోను, చేతి బాంబులతోను దాడి జరిపారని హరిజన క్రైస్తవ సంఘం ఒక ప్రకటనలో ఆరోపించినది.

ఈ దాడి గురించి ముందునా తెలుసుకొని హరిజనులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేయగా ఆయన వారి రక్షణకోసం పోలీసులను పంపారు కాని పోలీసులు హరిజనులకు రక్షణకల్పించడానికి బదులుగా వారిపైనను లాఠీచార్జి బాల్బులు జరిపారని కూడా హరిజన క్రైస్తవ సంఘం ఆరోపించినది.

పోలీసుల లాఠీచార్జి అగ్రవర్ణాలదాడి వలితంగా 12మంది హరిజన దాలుని తలపైన కలపైనగాయాలు తగిలాయనిసంఘం ప్రకటనలో తెలిపింది బాలున్ని గుంటూరు ఆసుపత్రికి చేర్చారు. పరి 40 మంది కూడా గాయపడ్డారు. వీరిలో స్త్రీలు పిల్లలు కూడా ఉన్నారని వారు తెలియచేశారు.

ఈ ప్రాంతం ప్రజలు భయానకస్థితిలో ఉన్నారని వారందరికీ తక్షణమే రక్షణ కల్పించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రికి వారు విజ్ఞప్తి చేసారు.

జీతాలు పెంచాలని ఆదోని కార్మిక సంఘాల వినతి

(ఆంధ్రభూమి విలేకరి)

ఆదోని, మే 10

జనతాపార్టీ అధ్యక్షుడు ఇటీవల ఇక్కడ రాయలసీమ మిల్స్ జాతీయ కార్మిక సంఘం తదితర సంఘాల సమావేశం జరిగినది జిల్లా జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. రామలింగారెడ్డి ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. కార్మిక నాయకులు శ్రీ తె. హనుమంతప్ప ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాయలసీమ మిల్లు యాజమాన్యం జరిపిన దురంతాలపై, సదుల దుర్వినియోగంపై న్యాయ విచారణ జరిపించాలనీ, కార్మిక సంఘాల హక్కులపై యాజమాన్యం ఐక్యం కల్పించుకోరాదనీ, మిల్లులనుండి తొలగించిన కార్మికులను చెందిన పనులలో చేర్చుకోవాలని కోరుతూ ఈ సమావేశంలో తీర్మానించారు.

పేమన్ ఉద్యోగాలకు సంబంధించినంత వరకు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని పునరుద్ధరించాలని కోరారు. మూసివేసిన ప్రయోగాత్మక చేనేత పరిశ్రమను ఎమ్మిగనూరులో ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆదోని సెంట్రల్ స్టోర్సు సూపర్‌బజార్ సిబ్బంది జీతాలను ఇరవైశాతం హెచ్చించాలని కోరారు. డాక్టర్ లక్ష్మణశెట్టి, శ్రీ తె. ఆదప్ప ప్రభృతులు ఉపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

జిల్లా అటవీశాఖ,
కరీంనగర్ తూర్పు
డివిజను.
తేది.

వేలము ప్రకటన

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియపరుచునది ఏమనగా కరీంనగర్ తూర్పు డివిజను యొక్క 1977-78 సంవత్సరపు కలప కోపులు మరియు గుడ్డెలు బడిన కలపకోపులు మామూలుగా జతపరిచిన మామూలు ఎట్టిక క్రమం తేది 18 మే మరియు 19 మే 1977 రోజున జిల్లా అటవీశాఖాధికారిచే కరీంనగర్ పశ్చిమ డివిజనులో గల వేలం హాలులో ఉదయము 11.00 గంటల నుండి వేలం జరుపబడును. మిగతా అవసరమైన వివరములు మా కార్యాలయము నుండి కాని రేంజ స్థానిక రేంజ్ ఆఫీసర్ ఆజాంనగర్, ఘనాపల్లి, చిలకాని మరియు మహాదేవపురం నుండి ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా పొందగలరు.

ఇట్లు
ఆర్.డి. రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్.,
జిల్లా అటవీశాఖాధికారి
కరీంనగరం తూర్పు డివిజన్.

DIPR-474/Advt/77

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

టెండరు ప్రకటన

నెం. సిఇడి/సిఎస్.ఇ/13/77-78

ఎస్ఎఆర్‌బిసి కాంప్లెక్స్‌లో నెం. 51 భవనమువద్దగల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 31-5-77 తేదీ మధ్యాహ్నం 2.30 గంటలవరకు కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు.సిఇడి, డిఎస్. శ్రీ హరికోటవారిచే సీల్డు టెండర్లు స్వీకరింపబడి అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. అంచనా ఖరీదు రు 81.000/-. ధరావతు పైకం రు.2.200/- పూర్తిచేయుటకు గడువు: 3 నెలలు. సేల్స్ టాక్స్‌తోసహా రు. 5/-లను చెల్లించి. ఇట్టి పనులను చేయుటలో సాంకేతిక మరియు నిర్వహణానుభవాన్ని తెలియపర్చే రుజువును అందజేసి 12-5-77 నుండి 30-5-77 వరకు పనిచేయు రోజులలో ఉదయం 10 మరియు 4 గంటల మధ్య డాక్యుమెంట్లను పొందవచ్చును.

DAVP 683(13)/77

చరణ్ రచించిన గాంధేయం పుస్తకానికి రాయ్ ప్రశంస

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

గాంధేయ పద్ధతిలో అర్థికాభివృద్ధి సాధించడానికై కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ రూపొందించిన ప్రణాళిక జాతీయ స్థాయిలో చర్చించదగిన పత్రమని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరాయ్ అన్నారు.

ఇది చాలా చక్కని సిద్ధాంత పత్రమనీ గాంధీజీ చేసిన పెక్కు సూచనలు దీనిలో ఉన్నాయనీ శ్రీ రాయ్ పత్రికా విలేకరులకు చెప్పారు.

గత సెప్టెంబరు వారం తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తనకు శ్రీ చరణ్ సింగ్ ఈ ఎత్నాన్ని అభిప్రాయార్థం పంపించారనీ నిన్న అయనను కలసి ఈ పత్రం గురించి తన అభిప్రాయాలు తెలియజేశాననీ శ్రీ రాయ్ చెప్పారు.

అభ్యర్థుల ఎంపికకై జనతా పార్టీ పరిశీలకులు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

పశ్చిమాన అసెంబ్లీలకు ఎన్నికలు జరిగే 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనతా అభ్యర్థుల ఎంపిక నిమిత్తం రాష్ట్ర ఎన్నికల కమిటీలకు తోడ్పడడానికై జనతా పార్టీ కేంద్ర కార్యవర్గం ఈక్రింది వారిని పరిశీలకులుగా ఎంపికచేసింది.

కేంద్ర హోంమంత్రి ఉత్తరప్రదేశ్‌లో పరిశీలకుడుగా ఉంటారు.

మిగతా వివరాలిలా:

పశ్చిమ బెంగాల్	—పి. బి. గుప్త
బీహార్	—ఆచార్య రామమూర్తి
ఉత్కళ	—శాస్త్రి పెర్నాండెజ్
ఢిల్లీ	—ఎ. బి. వాజపేయి
హిమాచల్ ప్రదేశ్	—వారియా
పంజాబ్	—ఎల్. కె. అద్వాని
రాజస్థాన్	—శాంతిభూషణ్
మధ్యప్రదేశ్	—జగజీవన్‌రామ్
తమిళనాడు-పుదుచ్చేరి	—వెలింగ్సు
కాశ్మీర్	—కృష్ణకాంత్
హర్యానా	—రాజ్‌నారాయణ్

రాష్ట్రాలలో జనతా పార్టీ అభ్యర్థుల ఎంపిక విషయంలో వచ్చే విభేదాలను పరిశీలకులు పరిష్కరిస్తారనీ, పార్టీ అధ్యక్షునితో సంప్రదించి తుది నిర్ణయాలను ప్రకటిస్తారనీ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ పత్రికాప్రతినిధులకు చెప్పాడు

కార్మికులు ప్రాముఖ్యం పెంచుతూ నూతన విధాన రూపకల్పన

బెంగుళూరు, మే 10 (సమాచార్)

పారిశ్రామిక కార్మికులు బాధ్యతతో వ్యవహరిస్తూ పరిశ్రమల నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించి గట్టిగేట్లు నూతన కార్మిక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తున్నదని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇంతవరకూ కార్మికులు ఏది కోరినా దానిని చెల్లుబాటు చేయడానికై ప్రయత్నించవలసి యుండేది. ఇప్పుడు కార్మికులు కార్మిక సంఘాలు యాజమాన్యాలు అంగీకరించేటట్లు తయారయినాయనీ ఆ పద్ధతిని మార్చి కార్మికులలో సంస్కృతిని పెంచి వారికి పరిశ్రమలలో గౌరవప్రదమైన స్థానం లభించేట్లు చేయడానికై నూతన విధానాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదనీ ఆయన అన్నారు.

ఖనిజశాస్త్రజ్ఞుల పై సదస్సులో 14న చర్చాగోష్ఠి

హైదరాబాద్, మే 10 (సమాచార్)

అబుల్ కలాం ఆజాద్ ప్రాచ్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో మే 14 వ తేదీన ఇక్కడ ఖనిజాల ఖనిశాస్త్ర పరిశోధనపై అర్థశాస్త్ర, ఆల్చురాసలపై మూడు రోజుల పాటు చర్చాగోష్ఠిలో జరుగుతుంది ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ మే 18 న ఈ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుండి సంస్థల నుండి ప్రతినిధులు తమ రచనలను ఈ సదస్సుకు పంపుతారు.

పాలరి పనులు

ఖరీఫ్ సాగుకు సూచనలు

రాబోయే ఖరీఫ్‌లో వరి, జొన్న, పత్తి సగ సజ, కంది మొదలైన పైర్లను సాగు చేయటం జరుగుతుంది. ఏపైరునైనా ఈఖరీఫ్‌లోసాగుచేసేదోళ్లు ముందుగానే విత్తనాన్ని నేకరించుకొని సిద్ధం చేసుకుని అయావంటలను సకాలంలో వేసుకోవాలి. విత్తనాలను వాడే ముందు, ముందుగా విత్తన శుద్ధి మందులతో కలిపి శుద్ధి చేసి తరువాత పనియోగించటం మంచిది. దీనివల్ల విత్తనంద్వారా వ్యాపించే తెగుళ్లు పైర్లకు ఎట్టినష్టంకలుగకుండుటానికి కాగలదు. వరి సాగుచేసేదోళ్లు నాడుమళ్ళు పోసే ముందు విత్తనాన్ని అగ్రసాన్, నేరసాన్, కాప్టాన్ మందుల్లో ఏదో ఒక మందుతో కలిపి శుద్ధి చేయాలి. తూకాన్ని బట్టి ఒక భాగం అగ్రసాన్ లేదా నెరసాన్ మందుకు నాలుగువందల భాగాల విత్తనాలను కలిపి గాని లేదా ఒక భాగం కాప్టాన్ మందుకు మూడు వందల భాగాల విత్తనాన్ని కలిపి గాని విత్తన శుద్ధిచేయాలి ఈ విధంగా చేయటం వల్ల అగ్గి తెగులు, మొదలైన తెగుళ్ల పరిధిరుకు నష్టం కలుగ చేయకుండా వుంటాయి. జొన్నను ఎండించే చోట్ల విత్తటం ఆలస్యంఅయ్యే పరిస్థితుల్లో మొప్పుపంపే ఈగవల్ల నష్టంకలుగుతుంది వుండటానికిగాను కార్బోఫ్యూరాన్ మందులో విత్తనాన్ని శుద్ధి చేయటం మంచిది. యారైతాం కార్బోఫ్యూరాన్ మందును వంద గ్రాములను ఒకకిలో విత్తనాలకు వాడవచ్చు అయితే ఈ విధానం కొన్ని మెళకువలతో కూడి వున్నది. కనుక సమీపంలో వున్న సహాయ వ్యవసాయఅధికారి సహకారంతో దీనిని నిర్వర్తించటం మంచిది. కాటుక తెగులు సమస్య వున్న చోట్ల ఒక భాగం మెత్తని గంధకం పొడికి రెండు వందల భాగాల విత్తనం చొప్పున తూకాన్ని బట్టి కలిపి విత్తనశుద్ధిచేయాలి. ఈ ఖరీఫ్‌లో ఎటువంగ పైరును ఎనే చోట్ల విత్తటానికి ఒకరోజు ముందుగా విత్తనాలను కాప్టాన్ పైరుడు మందులో ఏదోఒక దానితో కలిపి విత్తనశుద్ధి చేయాలి. ఒక భాగం కాప్టాన్ లేదా పైరుడు మందుకు మూడు వందల భాగాల విత్తనం చొప్పున తూకాన్ని బట్టి కలిపి విత్తనశుద్ధి చేయాలి.

కర్నూలు జిల్లా రైతులకు 75 లక్షల ఖరీఫ్ ఋణాలు

కర్నూలు, మే 10 (సమాచార్)

రానున్న ఖరీఫ్ కాలంలో జిల్లాలోని రైతులకు దెబ్బైఐదులక్షల రూపాయల మేరకు స్వల్పకాలిక ఋణాలు పంచిపెడతారు. వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ ఎం. ఎ. బేగ్ ఖరీఫ్ ప్రణాళిక గురించి జిల్లా అధికారులతో చర్చలు జరిపారు.

ఖరీఫ్ ప్రణాళిక క్రింద ఆరవైవేల ఎకరాలలో ఆధికదిగుబడిరకం వరి, ఇరవైవేల మొక్కజొన్న, ఐదువేల ఎకరాలలో అధిక దిగుబడిరకం సజ్జ వేస్తారు.

తుంగభద్ర దిగువకాలువ ప్రాంతం కర్నూలు, కడప అయకట్టు ప్రాంతాలలో రైతులకు పొదుపుగా నీటివాడకం గురించి తెలిపే ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. ముఖ్యంగా జిల్లాలోని సన్నకారు రైతుల ప్రయోజనాల కోసం ఈప్రదర్శన ఏర్పాటు చేస్తారు. ఈఖరీఫ్ ప్రణాళిక క్రింద జిల్లాలో తొంభైవేల ఎకరాలకుపైగా వేరుశనగ వేస్తారు. ఈ పంటలకు పట్టేచీడలు, తెగుళ్ళ నివారణకు తగిన చర్యలు తీసుకోవడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు.

మచిలీపట్నం ఆర్. టి. సి. సిబ్బంది నిరాహార దీక్ష

మచిలీపట్నం మే 10 (సమాచార్)

తమకోర్కెలపట్ల యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా జాతీయ మజ్దూర్ సంఘానికి చెందిన మచిలీపట్నం ఆర్. టి. సి. సిబ్బంది రిలే నిరాహారదీక్ష జరుపుతున్నారు. సిబ్బంది నిరాహారదీక్ష ప్రారంభించి నిన్నటికి నాలుగు రోజులు అవుతున్నది.

రోజుకు నలుగురు చొప్పున ఉద్యోగులు పంతుం వ్యా నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

సంజీవయ్య వర్ధంతి

సంజీవయ్య సేవాదళ్ ఆధ్వర్యంలో ఏ ఐ సి సి. మాజీ అధ్యక్షులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య ఐదవ వర్ధంతి జరిగింది.

ఈసందర్భంగా జరిగినకవిసమ్మేళనానికి మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. మల్లికార్జునుడు అధ్యక్షత వహించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు శ్రీ దాసరాల బ్రహ్మానందం జ్ఞాపికలు పంచిపెట్టారు.

కడప ఎస్.జి.టి.లకు బ్యాంకు ఋణాలు

(ఆంధ్రభూమి విలేకరి)

కడప, మే 10

పాడి పశువుల కొనుగోలు కోసం 25 మంది హరిజనులకు వెనుకబడిన తరగతుల శాఖ మం

పంచాంగం

బుధవారం, మే 11

వ్యక్తిశ్రీ చాంద్రమాన సింగళనామ సంవత్సరమై శాలి శుక్ల నవమి రాత్రి గం 8-25 నిల్లు వరకు. తదుపరి దశమి. శతభిషం దినరాత్రములు పూర్తి. వర్జ్యం మధ్యాహ్నం గం. 12-40 నిల్లు నుండి 2.30 నిల్లు వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ, బహిరంగ పలకలకూ శుభము కాదు.

వ్యాపార రంగం:- వెండి బంగారములు స్టాకులు పేర్లు యథాతథముగానుండును. కూనెలు, నూనెగింజలు, వ్రత్తి, జనవసార ధర తగ్గును.

ఆంధ్రభూమి

బుధవారం, మే 11

వెలుతురు చుట్టూరా చీకటి

విదేశాంగ మంత్రి శ్రీ అటల్ బెహారీ వాజ్‌పాయ్ మొన్న గ్వాలియర్‌లో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూంటే, నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా ప్రసక్తి వచ్చింది:- కొయిరాలా ప్రస్తుతం నేపాల్‌లో చెరసాలలో క్రుగ్గుతున్నారు:- నేపాల్ ప్రజానాయకులలో శ్రీ కొయిరాలా అగ్రగణ్యుడు:- పాతికేళ్ళకు పూర్వం తన దేశంలో రాణాల నిరంకుశపాలనకు వ్యతిరేకంగా విమోచనోద్యమం నడిపిన రాజకీయ యోధుడు:- అప్పట్లో రాణాల నిరంకుశత్వాన్ని తట్టుకోలేక, నేపాల్ రాజు భారతదేశంవచ్చి తలదాచుకున్నారు:- ఆ రోజుల్లో పండిత నెహ్రూ, జయప్రకాశ్ నారాయణ అందించిన సహాయఫలితంగా రాణాల పాలన అంతమై, నేపాల్ రాజుగారికి స్వాతంత్ర్యం లభించింది:- ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రాతిపదిక పడింది:- ఐతే, అతి త్వరలోనే అక్కడ ప్రజాస్వామ్యదాయలు హరించాయి:- రాజు స్వయంగా పరిపాలన చేబట్టి ప్రభుత్వాధినేత అయారు:- లాంఛనప్రాయంగా ఏవో ఎన్నికలూ, మంత్రివర్గ నిర్మాణం, మొదలైనవి ఉన్నాయిగాని, మంత్రివర్గాన్ని రాజుగారే నియమిస్తారు:- సర్వాధికారాలూ ఆయనవే:- అంతవరకూ రాణాల (వాళ్ళ అధికారం వంశపారంపర్యం) గుప్పెట్లో ఊపిరాడక్కపోయిన రాజవంశానికి తిరిగి పాలనాధికారం లభించింది:- అనగా ఫ్యూడలిజమ్ చెక్కుచెదరలేదు గాని ఏరాలకుశాధికారం చేతులు మారింది:- అంతే వ్యత్యాసం. నేపాల్‌లో నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పాటుకోసం ఎనలేని త్యాగంచేసిన కొయిరాలా రాజాగ్రహానికి గురియై, అనేక కడగండ్లుపడి, చిరకాలం మనదేశంలో తలదాచుకున్నారు:- ఇండియామీద నేపాల్ ఆగ్రహించడానికి అదొక కారణం:- నేపాల్ విద్రోహులకు భారత ప్రభుత్వం ఆశ్రయమిస్తున్నదని ఖాట్మాండూ ఆరోపణ:- బాలాకథ, కాలం, నడిచాక, యీ మధ్యనే కొయిరాలా నేపాల్ వెళ్ళిపోయారు:- ప్రభుత్వం ఆయనను వెంటనే అరెస్టు చేసింది:- మొదట భద్రతా చట్టం కింద నిర్బంధించి, ఆ తరువాత విడుదల చేసినట్లుగానే చేసి, వెంటనే వేరే అభియోగాలమీద తిరిగి నిర్బంధించింది:- ఆయన నేపాల్ సుప్రీమ్‌కోర్టులో "హెబియస్ కార్పస్" దరఖాస్తు పెట్టుకున్నారు:- ప్రస్తుతం విచారణ జరుగుతున్నది:- మే 15 వ తేదీన కోర్టు తీర్పు యిస్తుందట.

ముఖ్యాంశం ఆయన నిర్బంధం:- కేంద్రంలో జనతా ప్రభుత్వం ఏర్పడిన తరువాత, కొందరు జనతా నాయకులు ఖాట్మాండూ వెళ్ళి నేపాల్ రాజును కలుసుకుని కొయిరాలా విషయం ప్రస్తావించారు:- అమెరికా వెళ్ళడానికి ముందు శ్రీ జయప్రకాశ్ నారాయణ సైతం కొయిరాలా నిర్బంధంపట్ల ఆందోళన వ్యక్తపర్చారు:- పొరుగుదేశం ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలనే సంకల్పం లేదనీ, ఐనప్పటికీ, ఒక అనధికార వ్యక్తిగా, ప్రజాస్వామ్యవాదిగా, తన అభిప్రాయాన్ని వెల్లడించడం తన కర్తవ్యమనీ, పత్రికా ప్రకటన చేశారు:- నేపాల్ ప్రజల ప్రజాస్వామ్య ఉద్యమానికి లోగడ శ్రీ జయప్రకాశ్ స్వయంగా తాను సహాయం చేయడమే కాక అప్పట్లో బర్మా మంత్రివర్గంలో ఉన్న ప్రముఖ అంతర్జాతీయ సోషలిస్టు నాయకుడు యూ బా గ్వే చేతకూడా సహాయం చేయించారు:- కొయిరాలాను నేపాల్ ప్రభుత్వం పెడుతున్న హింస మనదేశంలోని ప్రజాస్వామ్య ప్రియులందర్నీ తీవ్రంగా కలవరపెడుతున్నది:- ఐనా చేసేదేమున్నది? బాధపడడమేతప్ప ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో మనం జోక్యం చేసుకోలేమని శ్రీ వాజ్‌పాయ్ వివరించారు:-

మన ఇరుగుపొరుగు దేశాలలో ఎక్కడా ప్రజాస్వామ్యాయలు లేకపోవడం గమనార్హం:- ఇటు పాకిస్తాన్‌లో, అటు బాంగ్లాదేశ్‌లో, హిమాలయ రాజ్యాలైన నేపాల్, భూటాన్‌లలో, బర్మాలో, సర్వత్రా నియంతృత్వాలే అధికారంలో ఉన్నాయి:- నియంతృత్వాల వలయమధ్య ఉన్న విశాల భారతదేశం ఒక్కటే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని సంరక్షించుకుంటూ వస్తున్నది:- ఇటీవల 19 మాసాలపాటు మన దేశంలో కూడా ప్రజాస్వామ్య దీపం ఆరిపోయింది:— ఇక వెలగదేమోనని ప్రజలందరూ నిరాశకులోనైన సమయంలో, లోక్‌సభ ఎన్నికల సహాయంతో ప్రజలు మళ్ళీ ప్రజాస్వామ్య దీపాన్ని వెలిగించి, అది వెనుకటికంటె దేదీప్యమానంగా ప్రకాశించాలని కాంక్షిస్తున్నారు:- అంచేత పాకిస్తాన్ సంక్షోభాన్ని చూసినా, బాంగ్లాదేశ్ లో సైనికపాలనను తిలకించినా, కొయిరాలా నిర్బంధాన్ని తలుచుకున్నా, ఇక్కడి ప్రజాస్వామ్యవాదులకు బాధ కలుగుతుంది:- నిరసన వెల్లడం సహజం:- చుట్టుపక్కల పరిస్థితులకు అనుస్పందించకండా ఉండడం అసాధ్యం:- ఐతే, చుట్టుపక్కల్ని చూశాక, ప్రజాస్వామ్యాన్ని ప్రాణప్రదంగా కాపాడుకోవడం ఎంత అవసరమో, ప్రతి భారతీయుడూ గ్రహించాలి.

నడుస్తున్న చరిత్ర

మందు చూస్తే గుణం అధికం అయినట్టు అనిపిస్తుంది! ఒంటికి అలవాటైపోయినవి పనిచేస్తున్నట్టు అనిపించవు. అందుకే కాబోలు డాక్టర్లు అప్పుడప్పుడు మందుమార్చి చూస్తుంటారు. అలాగానే కొత్తమంత్రి వచ్చినప్పుడల్లా తన శాఖకు సంబంధించి నంతవరకు-కాస్త కొత్త చిట్కాలు కనిపెట్టాలని చూస్తుండటం పరిపాటే. మన కేంద్ర విద్యా మంత్రిగారి మధ్య నెకండరీ విద్యార్థులకో సువార్తసరఫరా చేశారు. వారిపై నున్న "విషయభారాన్ని" కాస్త తగ్గిస్తుతామని. అంటే నెకండరీ స్కూలు విద్యార్థులు-అనేక రకాలవిషయాలలో పిల్లిరుల పద్దతుల బోధనలతో సతమతమవుతున్న మాట నిజమే ఇంతచిన్న తరగతుల విద్యార్థులకి కూడా ఓ బండెడు అచ్చుపుస్తకాలు, వాటి కొక్కొక్క దానికి కనీసం రెండో మూడోగా - నోటుపుస్తకాలు. ఇవి కుర్రాళ్ళ కుండడం సరే-కాని వీటిని చదివి చదివింపించి-నోట్సులు, పరీక్షలు-దిద్దడాలు అన్నీ చేసే టీచర్ల గురించి కూడా విద్యామంత్రి కాస్త గట్టిగా ఆలోచించి భారం తగ్గించే ఏతరం రూపొందిస్తే బాగుంటుంది. పిల్లలపై అనవసరపు హడావుడి విషయాలను తగ్గిస్తే వారికి నిజంగా యిష్టముండే విషయాలపై దృష్టి కేంద్రీకరించడానికి అవ్వడప్పుడు మందుమార్చి చూస్తుంటారు. నరరావున్న పట్టణ్ణట్ట సరిగ్గా చదవడమేకాదు-అర్థం చేసుకుని మానసికంగా కూడా వారి పెరుగుదలకు అవకాశం వుంటుంది. పై చదువులకైతే పునాది అనదగిన నెకండరీ విద్యావిధానంలో బర్డెన్‌తో పాటు తగ్గించి, సరిచేసి, పెంపొందించవలసిన విషయాలు చాలా వున్నాయి. అందులో ముఖ్యంగా ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులకు గౌరవం ఏర్పరచే బోధనకే నాందిపల్కిందాలి. అది జరగాలంటే ఉపాధ్యాయుల జీవన భృతి-గర్వదాయకంగా చేయకల్గాలి. అలా జరుగాలంటే ఉపాధ్యాయు వృత్తి గౌరవంగా తోపించేదిగా చేయకల్గాలి. ప్రతుకలేక బడిపంతులు అన్న నిగ్గు చేటు మాటను తొలగించే ప్రయత్నం చేయాలి. యిటేలా సాధ్యం? తీగ కదిలిస్తే డొంక కదులుతుందన్న భయం లేని వారే యీ పని ప్రారంభించ

కె. రామలక్ష్మి

దానికి సరైనవాడు లేకపోతే మన రాష్ట్రంలో యిస్తాం యిస్తాం! చేస్తాం చేస్తాం అన్న ఉద్ధరణలలాగా టీచర్ల జీతాలలాగా పెన్షన్సులాగా తయారయ్యే ప్రమాదం వుంది.

* * *

కాదేదీ కవిత కనర్హం అని ఓ మహాకవి కుక్కపిల్లనీ అగ్గిపుల్లనీ కవితా వస్తువు చేశాడు. (మనిషిని సరే సరి!) అలాగ్గా వంటలో కరివేపాకులాగా అని 'కరివేపాకు' నింక తీసిపారేయడానికి వీలులేదు! ఈ మధ్య తెనిదినాపర్విమంచి ఓ రిపోర్టువచ్చింది. కర్రాయి కొండంచిది కరివేపాకు కాస్తా కలకత్తాకి ఎగుమతి అవుతోందట! ఈ కర్రాయి కొండలు దక్షిణ ఆర్కాటులోనివి. ఈ కొండల నిండా కరివేప అడవులే. కాని యిన్నాళ్ళు అంత గిరాకీ తగిలని యీ వస్తువు కిప్పుడు పనిలేని విలువ ఏర్పడింది. ఇక్కడి కరివేపాకు రోజుకి వేయి రూపాయిలకి పైగా విలువ చేసేది. అటవిక శాఖాధికారులు మద్రాసుకి తరలిస్తున్నారట. మద్రాసునుంచి యిదైతే ద్వారా. లారీలద్వారా కలకత్తాకి పంపిస్తున్నారట.

కొన్ని నెలల క్రిందటనే యీకర్రాయి కొండ ప్రాంతం-వార్తల కెక్కింది. అప్పటిదాకా యీప్రాంతం పాతకాలపు జాగీర్దారీ పద్దతి కింద వుండేది. ఇప్పుడిప్పుడే దాన్ని తిరిగి సర్వే చేసి రెవెన్యూ పిలువడం కష్టే ప్రయత్నాలు చేస్తున్నారట. ఈ కొండ ప్రాంతం మొత్తం పద్దెనిమిదిచేల చదరపు కిలోమీటర్లదాకా వుంటుంది. మన దేశంలో అన్నీవున్నాయి- కాని లేనిది-క్రమపడే ఉద్దేశ్యం లేకపోవడమే నేమో అని అనిపిస్తుంది. లేకపోతే- యీ కరివేపాకు - కలకత్తా కేం కర్మ. డిహైడ్రేట్ చేసి శుభ్రంగా బనిచి వారి ముద్రతో విదేశాలకు ఎగుమతి చేయించవచ్చు. అసలు బొగ్గాహిత వ్యాపార లక్షణాలు మన యువతలో తక్కువగానే-లేకపోతేనా - వ్యాపారం చేయడానికి పెట్టుబడే కావాలని లేదు- ఆ మనవాళ్ళు ఎక్కడ కాదన్నారు మహాకవి అని కుక్కపిల్లదా పిల్లిపిల్లదా పిచికపిల్లదా పిల్లిపిల్లదా కవిత్వంగాస్తూ 'ఎవరూ గుర్తించడం లేదోయ్' అని గోంపెడతారెగాని 'కరివేపాకు డి హైడ్రేషన్ కంపెనీ ఇన్ కార్పొరేటెడ్ - అంటూ స్థాపించి అంతర్జాతీయ వ్యాపారానికి-నాంది పల్కరేం? దీన్నేకాలోచు'మనలో పెధవాయిలనం' అన్నారు కవులు.

ఎమర్జెన్సీ అనంతరం ప్రచారసాధనాలు

వాగాంతు వణకవచ్చు. నా మాట తడబడవచ్చు. నాకళ్లు చెమ్మగిలవచ్చు. ఒక క్రమంలో నేను ప్రసంగింపలేకపోవచ్చు. దానిలో ఉద్విగ్నత ప్రస్ఫుటం కావచ్చు. ఇంతే జరిగితే. అందుకు నన్ను మన్నించండి. ఇంచుమించుగా 20 నెలలపాటు మనదేశంలో పెక్కుమంది ఇతరులవలె-నేను సైతం బాధతో విలవిలలాడాను. నిగ్గుతోకుమిలిపోయాను. కొన్ని కొన్ని ఘట్టాలలో క్రుగ్గుకుపైనే రోతవుట్టింది, ఈడ్దినాలు రాకముందే నేను ఎందుకు చచ్చిపోలేదని వ్యసనపడ్డాను. దేశం తిరిగి నిరంకుశవరిపాలనలో పడకముందే. నికృష్ట స్థితికి దిగజారక ముందే-వెళ్ళిపోయిన కోటంరాజు రామారావు. భాసా మన్యారావు. ఫ్రాంక్‌మొరేస్ మొదలయిన తోటి పత్రికా సంపాదకులు ఎంతటి అదృష్టవంతులని వదేవదే వారిని తలచుకొని అసూయపడ్డాను. ఇంతగా లోలోనదాచుకొన్న ఈబాధను, ఈ సిగ్గును, మీకు విడమర్చి చెప్పడం నాకు సాధ్యం కాకపోవచ్చు. అయినా ప్రయత్నం చేసి చూస్తాను.

1975జూన్26వ తేదీని నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించినప్పుడు-తక్కిన ప్రాథమిక స్వాతంత్ర్యాలతోపాటు పత్రికా స్వాతంత్ర్యాన్ని అపహరించి నప్పుడు-నేను రెండో నిర్ణయాలను చేసుకోవాలనిపించింది. ఒకటి...దినపత్రిక ఎడిటర్‌గా నా పదవి నుంచి వీలయినంత త్వరలో తప్పుకోవటం, రెండో రేడియోస్టేషన్‌లో మరి అడుగు పెట్టకపోవటం. తొలికదని కాబట్టి ఈ రెండవ నిర్ణయాన్ని పాటించగలిగాను. పోతే కొన్ని ప్రత్యేక పరిస్థితుల ప్రాబల్యంవల్ల మొదటినిర్ణయాన్ని విశేషి వింబన తర్వాతనే పరిపాలించగలిగాను. అయితే, ఎమర్జెన్సీ ప్రకటన జరిగిన తొలి రోజులలోనే పేరుకు మాత్రమే ఎడిటర్‌గా కొనసాగగలనని స్పష్టం చేశాను. ప్రత్యక్షంగా గాని. పరోక్షంగా గాని నా రచనల ద్వారా నియంతృత్వ వ్యవస్థను సమర్థించబోనని స్పష్టం చేశాను. అన్నట్టు. మరొక షరతు కూడా పెట్టాను. ఎడిటర్‌గా నాపేరు ప్రతికన్న వున్నంత వరకు అమ్యులైనా సరే సంపాదకీయాల ద్వారా నియంతృత్వ వ్యవస్థను బలపరచరాదన్నది ఆ షరతు. ఏ షరతులు పెట్టినా, ఎన్నిషరతులు పెట్టినా ఇది కాంప్రమైజ్ అని నాకు తెలుసు. ఇది హృదయ దౌర్బల్యమే అని కూడా నాకు తెలుసు. ఇది కర్గించిన ఆశాంతి. ఇది పుట్టించిన ఆందోళన కొంతవరకైనా తగ్గగలదేమో అని పారిస్ వెళ్ళాను. లండన్ వెళ్లాను. అక్కడి నుంచి షికాగో, మాడిసన్, డెన్వర్, డెట్రాయిట్, నెయింట్‌లూయిస్, టొరంటో, అటావా, వాషింగ్టన్, న్యూయార్క్ మొదలైన అనేక నగరాలకు వెళ్ళాను. ఇదివరలో నాలుగుసార్లు విదేశాలకు వెళ్లినవుడు, సుప్రసిద్ధమైన పెక్కు పత్రికా కార్యాలయాలను, విశ్వ విద్యాలయాల కేంద్రాలను సందర్శించాను. అక్కడి జర్నలిస్టులతో, ప్రొఫెసర్లతో సుదీర్ఘ సంభాషణలు జరిపాను. వారితో కొందరు మన దేశాన్ని, మన ప్రభుత్వాన్ని విమర్శించగా వారి వైఖరిని నిరసించాను, వారి వాదాన్ని ఖండించాను. ఈ తూరి మాత్రం ఏ జర్నలిస్టు ఎక్కడ తారసిల్లుతాడో అని భయం ఏ ప్రొఫెసర్ ఎక్కడ పలుకరిస్తాడో అని నిగ్గు. అందువల్ల తలవంచుకు నడవ వలసి వచ్చింది. దొంగబాటుగా తిరగ వలసి వచ్చింది. సెన్సార్‌షిప్ కారణంగా యిక్కడ బయటికిపొక్కని అన్యాయాలను గురించి అత్యాచారాలను గురించి అక్కడిపత్రికలలో వార్తలను, వ్యాసాలను చదవగా మనసు చివుక్కుమనేది. గుండెలోపై మర్మపటి ఎత్తినట్టు అనిపించేది. ఇందువల్ల అక్కడ మరి నిలవలేక యిక్కడికి మూడు నెలలు తిరగకముందే వచ్చేశాను. తిరా యిక్కడికి వచ్చిన తర్వాత అక్కడనే మరి కొంతకాలం ఎందుకు ఆగిపోలేదని విచారం పట్టుకున్నది.

ఎమర్జెన్సీ కొనసాగిన 20 నెలలు విస్పందేహంగా నిక్కష్టమైన నెలలు, ఎందరెందరి అరెస్టు. వారిలో కొందరిని ఎంతగా చిత్రహింస. అయినా, అరెస్టు చేయబడిన వ్యక్తుల పేర్లను పత్రికల్లో ప్రచురించడం సైతం నేరమే. వారిపై జరుగుతున్న అత్యాచారాలను వెల్లడిస్తే అది క్షమార్హ కాని మహానేరం. 'ఈ వార్తలను, విశేషాలను ప్రచురించరాదు సుమీ' అని చెప్పడంతోనైనా ప్రభుత్వం సరిపుచ్చలేదు. ఏమి ప్రచురించాలో అది సూచించింది. ప్రచురించ వలసిందిగా అది సూచించినట్టివి అత్యుక్తులు, లేదా అబద్ధాలు, ప్రశంసలు లేదా స్తోత్ర పాఠాలు. ఇందుకు సమ్మతించకపోతే దాన్ని అమిత్రవర్యగా-అన్‌ఫ్రెండ్లీ ఏర్పాగా పరిగణిస్తానని

నార్లవెంకటేశ్వరరావు

ప్రభుత్వం హెచ్చరించింది. దానికి ముఖ్యంగా కావలసింది ప్రధాని భజన, ఆమె నాయకత్వం భజన, ఆమె 20 సూత్రాల భజన. అదిలో ఆమె భజన చేస్తే సరిపోయేది. అటుతర్వాత ఆమితో పాటు ఆమె రెండవ కుమారు భజన చేయవలసిన దుర్గతి పట్టింది. అతడి పంచసూత్రాల భజన జరవ వలసిన దౌర్భాగ్యం పట్టింది. తల్లి కొడుకులలో ఎవరి భజనలో ఏ మాత్రం లోపం జరిగినా, ప్రభుత్వం నుంచి, దాని అనుబంధ సంస్థల నుంచి అడ్వర్టైజ్‌మెంట్లు నిలువుచుల చేస్తామని బెదిరింపులు, ఆ బెదిరింపులను ఖాతరు చేయకపోతే యితర విధాల అనేక కష్ట నష్టాల కల్పన. ఎమర్జెన్సీ పేరుతో ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సుల ప్రకారం, అదిచేసిన శాసనాల ప్రకారం ప్రభుత్వాదేశాలను ధిక్కరిస్తే ఆ మరుక్షణంలో పత్రికా కార్యాలయానికి తాళం పెట్టవచ్చు. అంతేకాదు: దాని కార్యాలయంతో పాటు ముద్రణాలయాన్ని, దానికి చెందిన సమస్తాన్ని ప్రభుత్వ ఆస్తి కింద వశపరచుకోవచ్చు రేడియో స్టేషన్‌లు, టెలివిజన్ కేంద్రాలు సరసరి తమ యాజమాన్యంలోగల సంస్థలు కాబట్టి వాటిని ప్రభుత్వం మరింతగా తన నియంతృత్వ ధోరణుల సమర్థనకు వినియోగించుకొన్నది. ఎమర్జెన్సీ రోజులలో అకాశవాణి అధికార వాణిగా మారింది. దూరదర్శిని ప్రాస్వదర్శినిగా రూపొందింది. మన దేశంలోని విరక్త దాస్యత దృష్ట్యా ఈ రెండు ప్రచార సాధనాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. అందువల్ల వీటివి దుర్వినియోగ పరచడం ప్రత్యేకించి శోచనీయమైన విషయం. బ్రిటిష్ వారి పరిపాలనలో పైతం అయిదేళ్లు 1942 నుంచి 1947 వరకు ఒక దిన పత్రికకు నేను ఎడిటర్‌నే. అప్పుడైనా ఇంతటి విశ్వంఖలత్వం లేదు. ఇందులో సగమైనా కాఠిన్యం లేదు. వారావు అర్థ శతాబ్దికి విస్తరిస్తున్న నా జర్నలిస్టు జీవితంలో అతి హీనమైన, హేయమైన సమయం ఎమర్జెన్సీ కొనసాగిన 20 నెలలే ఈ నెలలలో ఒకనాడు నేను అన్నం ముట్టలేదు. ఒక గుక్కెడు మంచినీళ్ళయినా తాగలేదు. ఏ పరిస్థితిలో నేను ఈ మేరకు వెళ్లానో, అయినా తిరిగి ఎందుకు కాంప్రమైజ్ అయ్యానో, ఆ వివరాలలోకి వెళ్లడం ఇప్పుడు, ఇక్కడ భావ్యం కాదు. కాగా, నేను తిరిగి పట్టిగా చెప్పబోతున్న మాట జీతం డబ్బులకు కాక, జీవితపు విలువలకు ప్రాధాన్యమిచ్చే పత్రికారచయితలకూ, సంపాదకులకూ ఎమర్జెన్సీ కాలంలో ఇండియా ఒక నరక కూపంగా మారిపోయిందనీ, అప్పటిలో అదృష్టవంతుల జాబితాలో వెలువల వున్నవారు కాదు. వాటిలోపల వున్నవారే ఇట్టి ఘోర పరిస్థితి ఏర్పడవచ్చునని 1971 లోనే నాకు భయ సందేహాలు ఏర్పడ్డాయి.

నాటి మధ్యంతర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య చేస్తూ ఆమె సాధించిన ఘన విజయానికి శ్రీమతి గాంధిని వెంటనే అభినందించలేనని, తన నాయకత్వం, 'తన పదకాలు ప్రాథమిక స్వాతంత్ర్యాలను, ఇతర స్వేచ్ఛలను, ప్రజాస్వామ్య వ్యవస్థను భంగం కలిగించబోవని ఆమె దజాపు చేయవలసి వున్నదని నేను హెచ్చరించాను. దృష్టనన్న వెర్రిభ్రమ నాకు లేదుగాని, దీన్ని పోలిన మరొక హెచ్చరికను ఇంతకంటె గట్టిగా 1947 లోనే చేశాను. మరి బిడ్డ రోజులలో బ్రిటిష్‌వారి దాస్యం నుంచి మన దేశం బయట పడనున్నదనగా ఆగస్టు 10 వ తేదీన ఒక సంపాదకీయం లో పరతంత్ర పరిపాలన విశ్వయంగా బానిసత్వం పైన పుటికీ, స్వతంత్ర పరిపాలన అన్ని సందర్భాలలో విలిగా స్వాతంత్ర్యం కాదు కూడా కొన్నికొన్ని ఘట్టాలలో స్వతంత్ర పరిపాలన పరతంత్ర పరిపాలన కంటె దుస్సహ బానిసత్వంగా పరిణమించవచ్చు అని అనాడు నేను వ్రాశాను. ఎమర్జెన్సీ 20 నెలలలో మనం అనుభవించినట్టివి బ్రిటిష్ వారి దాస్యం కంటె మూమ్మటికీ మరింత ఘోరమైనట్టిది-క్రూరమైనట్టిది. నీచమైనట్టిది.

ఈ బానిసత్వం నా జీవిత కాలంలో బహుశా తొలగదని నేను నమ్మిన సమయాలున్నాయి. బ్రిటిష్ వారి బానిసగా పుట్టి పెరిగిన నేను పెద్రోవా వంశం బానిసగా బాధక తప్పదని నిర్వేదం చెందిన సన్నివేశాలున్నాయి. ఇట్టి ఘట్టాలలో అన్నం సహింపక అర్ధకలితో పస్తోండుండు మంచి లేచిపోతూ వుండేవాడిని. కంటికి నిద్ర దూరంకాగా, అర్ధరాత్రిదాటినా లోటలో ఆవేదనతో తిరుగులాడుతూ వుండేవాడిని. కాని మన సామాన్య ప్రజా సీకం పుణ్యంవలన బానిసగా బాధపడిన దౌర్భాగ్యం నాకు తప్పింది. ఇందుకు వారికి నేను చేయెత్తి నమస్కరిస్తున్నాను, మన సామాన్య ప్రజలకు కావలసినవి అన్న వస్త్రాలే కాని, ప్రాథమిక స్వత్వాలు కావని మనకు మన నియంతలు చెబుతూ వచ్చారు. వారికి మొన్నటి ఎన్నికలలో ఆ సామాన్య ప్రజలే ఎన్నటికీ మరువరాని గుణపాఠం నేర్పారు. అయితే కడచిన 20 నెలలు ఒక పీడకలగా మరచిపోవచ్చునన్న భరోసా ఎంతమాత్రం తగదు. శ్రీ మురార్జీ నాయకత్వాన నూతన కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక స్వత్వాలను, అన్యస్వేచ్ఛలను పునరుద్ధరిస్తున్నమాట నిజమే. పత్రికలపై నిషేధాలను, అది ఈ నరికే రద్దుచేసినదన్నమాట కూడా నిజమే. అయినా, స్వాతంత్ర్యానికి మనం చెల్లించవలసిన మూల్యం నిత్య జాగరూకత. ఈ సత్యాన్ని మనం ఎంతమాత్రం విస్మరించరాదు. ఆ మూల్యాన్ని చెల్లించడంలో మనం చూపిన అశ్రద్ధ కారణంగానే మన ప్రజాస్వామ్యం పంకపారంపర్య ప్రజాస్వామ్యంగా- థైనాస్టిక్ డెమొక్రసీగా-మారిపోగల ప్రమాదం ఏర్పడ నున్నట్టు తోచింది. ఆ ప్రమాదం తిరిగి మన దరిదాపులకైనా రారాదంటే. మనం కొత్త దారులలో ఆలోచించాలి. కొత్త దారుల వెంట నడవాలి. ఇదివరలో ఎవరి ప్రతిపత్తి ఎట్టిదైనా ఎమర్జెన్సీ కాలంలో శాంతి భద్రతల పేరుతో, సుస్థిరత్వం పేరుతో నిరంకుశ వ్యవస్థను నెలకొల్పినవారిని, దాన్ని నెలకొల్పడంలో వారికి తోడ్పడిన వారిని న్యాయ విచారణకు పెట్టి, సముచితంగా వారిని శిక్షించాలి. ఇందుకు వెనుదీస్తే తిరిగి నియంతలు తలయెత్తడం తథ్యం. వారి కాళ్లకు మొక్కి, వారిచెప్పులను మోసి, వారి ప్రాపకంతో పదవులను సంపాదించుకోవాలని స్వప్రయోజనాలను సాధించుకోవాలనే అపాత్రయనడేవారు తిరిగి ముందుకు రావడం తథ్యం. స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనడం కంటే దాన్ని పరిరక్షించు కొనటమే మరింత కష్టం. కడచిన 20 నెలల విషాదానుభవాల తర్వాతనైనా ఈ సత్యాన్ని మనం ఒక మంత్రంవలె నిత్యం జపించాలి.

(ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం సౌజన్యంతో)

ఇతరుల పేరుతో లేఖలు వ్రాయవద్దు

అయ్యా,

మే 8వ తేదీ ఆదివారం "ఆంధ్రభూమి" జనవాక్యంలో ఎవరో కొందరు వ్యక్తులు మీతో "పందదారతో ఇంటి పన్నుకు ఏమి సంబంధం?" అనే శీర్షికతో లేఖను నా పేరుతో ఆంధ్రభూమి పత్రికకు పంపినారు.

కాని నేను ఆ ఉత్తరం వ్రాయలేదు. ఆశీర్షికలోని విషయంతో నాకు ఎటువంటి సంబంధమూ లేదు.

అవ్యక్తులెవరేగాని, ఇటువంటి విషయాలను ఆధారయుక్తంగా వారి పేర్లతో పత్రికలకు పంపినట్లయితే మంచిదే. కాని తాము వ్రాసి, ఇతరుల పేర్లు ఇరికించడం చాలా అక్రమం. అలాంటి పనులు చేస్తే సంఘంలో వారికి గలస్థానం ఎలాఉంటుందో వారి పట్ల సంఘమేలా ప్రవర్తిస్తుందో తెలుసుకోగలరు.

కనుక ఇకపై ఇటువంటి తుంటరిపనులు చేయక క్రమ శిక్షణతో ప్రవర్తించాలని హెచ్చరిస్తున్నాను.

ఏ. జైహింద్ రెడ్డి

శంకరపల్లి.

* * *

తలా తోకాలేని ఉత్తర్వు

అయ్యా,

ప్రభుత్వపు జి.ఓ. నెం. 2855 తేదీ 6-8-69లో డ్రాయింగ్ టీచర్లు హయ్యర్ సెకండరీ, లోయర్ టి.టి.సి. కలిగివుండాలని అదు సంవత్సరాలలో యస్.యస్.యల్.సి. పూర్తిచేయాలని యమ్.ఇ.ఆర్‌కు సవరణ ఇచ్చారు. ఆర్ట్ కాఫ్ట్స్ టీచర్లకు యస్.యల్.సి. తొలగించాలని అనోసియేషన్ కృషిచేస్తున్నది. జి.ఓ. నెం. 3219 తేదీ 11.10.61లో యస్.యల్.సి.లో కొన్ని కనీసపు మార్కులు దాలన్నారు. డైరెక్టర్ ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 426-ఇ1/62 తేదీ 31-7-64 ప్రకారం యస్.యల్.సి. కానివారిని ఉద్యోగంలో వుంచాలని. ప్రభుత్వమెమో నెం. 1977-ఇ2/66-2 తేదీ 1-8-66లో 6.8.68ముందు చేరినవారికి యస్.యల్.సి. అక్కరలేదన్నారు. డైరెక్టర్ ప్రొసీడింగ్స్ ఆర్.సి. నెం. 460-ఇ/62.1 తేది 18-8-66లో 6-8-59 ముందు సర్వీసులోచేరి హయ్యర్ సెకండరీ, లోయర్ టి.టి.సి. పాందిమూడు సంవత్సరాల సర్వీసుగల వారిని రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. అనేక విజ్ఞప్తుల అనంతరం జి.ఓ. నెం. 666 తేదీ 18-3-68లో యస్.యల్.సి. విజయంగ తొలగించారు.

8-2-75న, పాఠశాల విద్యాశాఖ పెక్రటరితో అసోసియేషన్ జరిపిన చర్చల్లో పై ఉత్తర్వులవలన యేండ్లతరబడి సర్వీసు రెగ్యులర్ కాలేదనీ, ఇంక్రిమెంట్సు యివ్వలేదని తెలిపి న్యాయం కలిగించమని కోరగా వీరి సర్వీసు గుర్తించి పేపర్ ఇంక్రిమెంట్లు యిస్తామని, నండిట్సు, డ్రిల్లు, క్రాఫ్ట్ టీచర్సుకు హుదిరిగా గ్రేడులవారీ వేతనాలు యిచ్చి న్యాయం కలిగించగలమని అంగీకరించారు.

అయితే ఇంతవరకు పెక్రటరి అంగీకరించిన ఉత్తర్వులు రాలేదు. గ్రేడులవారీ వేతనాలు అమలు జరుగలేదు. సర్వీసు లెక్కించి వేతనాలు నిర్ణయించలేదు. తొలగించిన యస్.యల్.సి.సి జి.ఓ. నెం. 699 తేదీ 16-6-75ద్వారా 18-5-64 తర్వాత చేరిన వారికి ప్రవేశ పెట్టారు. ఈ పరిస్థితులను ప్రభుత్వం పరిశీలించి గ్రేడులవారీ వేతనాలు, సర్వీసు మొదటినుండి లెక్కించు యస్.యల్.సి తొలగింపును అమలు పరచి న్యాయం చేకూర్చగోరుచున్నాను.

జి. పి. మన్నానయ్య

ప్రధానకార్యదర్శి

(అ.ప్ర. ఆర్ట్సు క్రాఫ్ట్సు టీచర్ల సత్తెనపల్లి అసోసియేషన్)

* * *

రైసుమిల్లు రోడ లారీల సోడ

అయ్యా,

నిజామాబాద్ శ్రద్ధానంద రోడ్డులో "ఇంయార్‌సమత" ప్రక్కనగల రైసుమిల్లువల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఈ మిల్లువాడు రవాణా సౌకర్యాలకు వీని యోగించే లారీలు ఒక ఇరుకు రోడ్డుగుండా నడుపుతున్నాడు. రోడ్డు ఇరుకుగా ఉండటం వల్ల లారీలు ఆరోడ్డు ప్రక్కనగల 2-5-59 నెంబరు ఇంటిగోడలకు అనేక సార్లు ఢీకొన్నాయి. గత ఆగస్టు 20న లారీఢీకొని ఈ ఇంటిగోడ కూలిపోయింది. లారీలు ఈ రోడ్డుగుండా నడపవద్దని మిల్లు మేనేజమెంట్‌కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, వాటి నిర్లక్ష్యం చేశారు.

ఈ మిల్లు జనావాస ప్ర

ప్రకటన

ఈ రోజు రాత్రి 8.30 గంటలకు వివిధభారతలో "అందమే ఆనందం" చిత్రంపై ఘంటాపథ జయలక్ష్మి సమర్పిస్తున్న ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని వినండి.

దక్షిణదేశ యాత్ర

22 రోజులు 48 క్షేత్రములు రు: 400/-
11 రోజుల యాత్ర రు: 110.00, 9 రోజుల యాత్ర రు: 90.00.

వివరములకు:
ఎస్. బాలకృష్ణ, టైపిస్ట్ గ్రాంట్ బంగి మెట్, సికింద్రాబాద్-పోన్: 76078/76277.

జ్యోతిషం

పరిశీలించండి మీ భవిష్యత్తు జ్యోతిషం ద్వారా సరిగా చెప్పబడును. వ్యాధులు, కష్టాలు తొలగిపోవుటకు ప్రేమ వివాహాలకు మిత్రత్వానికి, ఉద్యోగ ప్రమోషన్ పిల్లలు మొదలగువాటికి సరైన సలహా పొందండి. స్త్రీలకు ప్రత్యేక వసతులు. వేళలు: ఉ॥ 8.00నుండి 12.00, సా 4.00 నుండి 8.00 గంటలు. సంప్రదించండి.

ఆర్. శక్తివాలా
నాంపల్లి టైప్‌రైటర్స్, పోలీస్ స్టేషన్ ఎదుట, హైదరాబాద్.
Khan & Sons)

పూర్తి యౌవనమును అనుభవించుటకు

స్త్రీ పురుష సుఖ వ్యాధులలో దీర్ఘకాలానుభవం గల అఖిల భారత ప్రఖ్యాతి గాంచిన డా. రాజా (Govt Regd సంప్రదించుడు. వీరు సరసమైన అంగీకారత. సంభోగ శక్తి నరాల చుట్ట మున్నగు వ్యాధులను లోపరహిత పద్ధతులలో ఆధునిక విద్యుత్ పరికరముతోను పరీక్ష చేయుదురని మరియొక సారి రూఢిగా చెప్పబడుచున్నది. వీరి చికిత్స వలన మీకు త్వరితగతిని శాశ్వత రోగ్యం, యౌవనమూ కలుగును, సమయము ఉదయము 8 నుండి సాయంత్రము 9 గంటలవరకు.

రాజా డిస్పెన్సరీ
పోస్ : 52519
శ్రీనివాస్‌రోడ్, కాచిగూడ, ప్రభాత్‌టాకీస్ వద్ద
హైదరాబాద్ - 500027

నేడే చేరండి!
జయశ్రీ గ్రూప్ లో
ఉచితం గా పొందండి!
జిప్ హేండ్ బ్యాగ్
జిప్ ఎయిర్ బ్యాగ్
బ్రీఫ్ కేస్
జిప్ డాక్యుమెంటుపైలు
పోకెట్ ట్రాన్సిస్టర్
నేడే రు26లు చెల్లించి సభ్యులుగా చేరండి! వివరములకు.
తొలుత చేరిన సభ్యులకు ఫ్రీగా ఇవ్వబడును. రాయండి.
ప్రాంతీయత లేదు లేదా బోట్ల జీతముపై లేదా కమీషను పై ప్రతినిధులు కావలెను.
PRAVIN INDIA

మైత్రీ సంబంధాల పటిష్టతకు అతి త్వరలో ఇండియా-అమెరికాదేశాలమధ్య చర్చలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఇరు దేశాల మధ్యగల మైత్రీపూర్వక సంబంధాలను పటిష్టపరచుకొనడానికి, ప్రపంచ శాంతి సాధనకు దోహదపడే విధంగా సహకరించుకుని కృషి చేయడానికి సంబంధించి భారత - అమెరికా దేశాల మధ్య త్వరలో చర్చలు ప్రారంభం కానున్నాయి.

అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయికి పంపిన ఒక లేఖలో పై విషయం పేర్కొనియుంది.

గత కొద్ది వారాలుగా ఈ ఇరువురు నాయకులమధ్య సాగుతున్న ఉత్తర ప్రత్యుత్తరాలలో ఒక భాగంగా కార్టర్ పంపిన తాజా లేఖలో ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు జరగాలన్న ఆ కాంక్షను వ్యక్తం చేశారు.

శ్రీ మొరార్జీ ప్రధాని పదవిని స్వీకరించిన సందర్భంగా ఆయనను అభినందిస్తూ జిమ్మీకార్టర్ ఒక సందేశం పంపారు. అదే విధంగా భారత-అమెరికా దేశాలమధ్య మైత్రీ సంబంధాలు త్వరలోనే పటిష్టం కావలసిన్న ఆకాంక్షను శ్రీ కార్టర్ తమలేఖలో వెలిబుచ్చారు.

శ్రీ కార్టర్ అభినందన సందేశానికి శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ, జనతాపార్టీ గాంధీ సిద్ధాంతాలకు కట్టుబడి వుంటుందని చెప్పారు.

శ్రీ మొరార్జీ-తన లేఖలో వెలిబుచ్చిన అభిప్రాయాలను, ఢిల్లీలో జరిగిన అలీన దేశాల సమన్వయసంస్థ సమావేశంలోచేసిన ప్రకటనలను శ్రీ కార్టర్ తన తాజాలేఖలో కొనియాడారు.

ప్రపంచదేశాలమధ్య శాంతిని సాధించడానికి తన ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని శ్రీకార్టర్ తన లేఖలో పేర్కొన్నారు. శాంతిసాధనకు, నిరాయుధీకరణకు పిలుపునిస్తూ అగ్రరాజ్యాలు అణ్వస్త్రాలు తగ్గించుకోవలసిన అవసరమెంతో ఉన్నదని శ్రీకార్టర్ ఉద్ఘాటించారు.

శ్రీ కార్టర్ లేఖకు శ్రీ మొరార్జీ త్వరలోనే సమాధానం పంపగలరని తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ యుద్ధం తర్వాత భారత-అమెరికా సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. ఇండియాకు అమెరికా అకస్మాత్తుగా సహాయాన్ని నిలిపివేసింది.

ఉభయదేశాల మధ్య సదవగాహనను పెంపొందించే నిమిత్తం రానున్న కొద్ది వారాలలో భారత అధికార బృందం అమెరికా పర్యటనకు వెళ్ళగలదని తెలుస్తున్నది.

జాతీయ వేతన విధానానికై సెకండరీ టీచర్ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఒకే సరమయిన జాతీయ వేతన విధానాన్ని రూపొందించడానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం (యు. జి. సి) మాదిరిగా ఒక సంఘాన్ని నియమించాలని అఖిల భారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య కేంద్రప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ టి. పీతాంబరన్ విలేకరులనుద్దేశించి మాట్లాడుతూ తమ ప్రతినిధివర్గం నిన్న కేంద్ర విద్యామంత్రి శ్రీ పి. సి. చందర్‌ను కలిసి సమాఖ్య కోర్కెలను తెలియ జేసిందని చెప్పారు. సూరత్ వేతన సంఘం సిఫార్సు చేసిన వేతనాల స్కేళ్ళు, 1972 అక్టోబర్ తర్వాత పెరిగిన కరవుభత్యం ప్రమాణంగా తీసుకొని జాతీయ వేతన విధానాన్నిరూపొందించాలని ఆయన సూచించారు.

పాఠ్య ప్రణాళిక తేలికగా ఉండాలని ఉపాధ్యాయులకు ఎన్నికలలో పాల్గొనే హక్కు కల్పించాలని, పాఠశాలలో ఉపాధ్యాయులకు తగినన్ని సౌకర్యాలు కల్పించాలని, పాఠశాలలో పనిచేసే సిబ్బందికి సంఘం స్థాపించుకునే హక్కు కల్పించాలని, పాఠశాలలో పనిచేసే సిబ్బందికి సరిపడా సెలవులు ఉండాలని, పాఠశాలలో పనిచేసే సిబ్బందికి సరిపడా సమాఖ్య కోరినట్టు శ్రీ పీతాంబరన్ చెప్పారు.

ముఖ్యమంత్రికి సురాన ఇండస్ట్రీస్ సిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాద్, మే 10

నాచారంలోని సురన ఇండస్ట్రీస్ సంస్థ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని సంస్థ సిబ్బంది సంఘం ముఖ్యమంత్రికి, కార్మికమంత్రికి విజ్ఞప్తి చేసింది.

సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. లింగం, నిర్వాహక కార్యదర్శి శ్రీ పి.సాహెబ్, శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఈ విజ్ఞప్తి చేశారు.

ఈఏడాది బోనస్ చెల్లింపును యాజమాన్యం ఉద్దేశ్యపూర్వకంగా నిలిపివేసిందని వారు అన్నారు. ఈచర్యపట్ల సంఘం నిరసన తెలుపుగా ఏప్రిల్ 11 నుండి పగటిపూట యాజమాన్యం లే అప్ ప్రకటించిందని తెలిపారు.

ఏప్రిల్ 14 నాడు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ దాలయంద్రయ్యపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ యాజమాన్యం ఆయనను సస్పెండ్ చేసిందని ప్రకటనలో తెలిపారు. అదేరోజు యాజమాన్యం లాకౌట్‌ను కూడా ప్రకటించిందని వారు తెలియజేశారు.

ఢిల్లీలో సమితి ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ చర్చలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

కోతలకు ముందు, ఆ తర్వాత పంటలు దిగుబడిలో నష్టాలు సంభవించకుండా నివారించడానికిగాను 2 కోట్ల రూపాయలతో సమితి ఆహార, వ్యవసాయసంస్థ (ఎఫ్.ఎ.ఒ.) ఏర్పాటుచేయ నుద్దేశించిన పని విధానంపై ఎఫ్.ఎ.ఒ. డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎడ్వార్డ్, వ్యవసాయ, పశుపాలన శాఖల కార్యదర్శి శ్రీ కె. ఎన్. నారంగ్‌తో ఇక్కడ చర్చలు జరిపారు.

గంటసేపు జరిగిన ఈ సమావేశంలో ఇండియాలో పంటదిగుబడిని పెంచడానికి పశువుల నిరపయోగ మత్సపరిశ్రమలోకి పెట్టబడి మిగిలిన అంశాలనుకూడా చర్చించారు. ప్రపంచదేశాలలో ఆహారపరిస్థితి కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చింది.

ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ వి. శివరామన్‌తోను, ప్రధాని ముఖ్యకార్యదర్శి శ్రీ వి. శంకర్‌తో కూడా డాక్టర్ ఎడ్వార్డ్ చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనకై డాక్టర్ ఎడ్వార్డ్ గత ఆదివారం ఇక్కడకు వచ్చారు. అధికారులతో చర్చలు జరపడమేగాక ప్రధాని శ్రీ మొరార్జీదేశాయిని, కేంద్ర మంత్రులు శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్, శ్రీ వాజ్‌పాయి, శ్రీ జగజీవన్‌రామ్‌ను కూడా ఆయన కలుసుకుంటారు.

జనతాలో సిక్కింకాంగ్రెసు విలీనంపై త్వరలో చర్చలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

జనతాపార్టీలో సిక్కిం కాంగ్రెసు విలీనం గురించి చర్చలకై జనతాపార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు మధు లిమాయె, నితయసింగ్ సహా ఒక వారం లోగా సిక్కిం వెళతారు.

ఆహారరంగంలో ఇండియా కృషికి డాక్టర్ ఎడ్వర్డు ప్రశంస

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

స్వల్ప కాలంలోనే 180 లక్షల టన్నుల మేర ఆహార ధాన్యాలు నిలువ చేయగలిగిన భారత దేశపు కృషి ప్రశంసనీయమైనదని బర్మరాజ్యమిత్రి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎడ్వర్డ్ నవోహ అన్నారు.

ప్రపంచంలో ఆహార సమస్య ఏర్పడకుండా ఉండటానికి తొలిదశగా కొన్ని కనీస నిల్వలు అవసరమన్న ఆహార, వ్యవసాయ సంస్థ ప్రతిపాదన లక్ష్యాన్ని వర్తమాన దేశాలలో మొదట భారత దేశమే సాధించిందని నేడిక్కడ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన అన్నాడు.

వ్యవసాయ రంగంలో భారత దేశం సాధించిన విజయాలను డాక్టర్ ఎడ్వర్డ్ కొనియాడుతూ ప్రస్తుతగోదుమ పంటకాలం మంగినే సరికి ధాన్యం నిలువలు రెండుకోట్ల టన్నులకు పెరగనున్నవని అన్నారు. తాము సేకరించిన పరిమాణం కన్నా ఈ నిలువలు ఎక్కువనికూడా ఆయన అన్నారు.

భారతదేశం వంటి వర్ధమాన దేశం తనకు గల పరిమితమైన వనరులతోనే ఇంత కృషి చేయడం ప్రపంచ ఆహార పరిస్థితికే ఆశావహమైనదని డాక్టర్ ఎడ్వర్డ్ నొక్కిచెప్పారు.

వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణాభివృద్ధికి భారత దేశం ఇస్తున్న ప్రాధాన్యత, తమ సంస్థ ఆలోచన విధానాన్ని ప్రభావితం చేసిందని డాక్టర్ ఎడ్వర్డ్ పేర్కొన్నారు. 1970లో తాను జరపనున్న ప్రపంచ పర్యటనలో ఇందుకు సంబంధించిన ఉదాహరణలను ఇవ్వనున్నట్లు కూడా ఆయన చెప్పడింది.

సురినామ్‌లో టెలిఫోన్ ఎక్స్‌చేంజీల ఏర్పాటుకు కాంట్రాక్టు లభ్యం

బెంగుళూరు మే 10

లాటిన్‌అమెరికాలోని సురినామ్‌లో రెండు ఇంటర్‌నేషనల్ ఎక్స్‌చేంజీల ఏర్పాటుకై ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌కు కాంట్రాక్టు లభించింది.

ఆపరేషన్ చేయించుకొని మళ్ళీ సంతానం కోరినవారికి చికిత్సలు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్నవారిలో కోరుకున్న వారికి తిరిగి సంతానాన్ని కలుగ చేయడానికిగాను ప్రభుత్వఖర్చుతో చికిత్సచేసే ఏర్పాట్లు కావించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేయించుకున్నా అనంతరం ఎదురయ్యే దుష్పరిణామాలను బట్టి వారికి తిరిగి సంతానం కావలసిన అవసరం ఏర్పడ వచ్చునని అందువల్ల వారికిచికిత్స జరపడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వాలకు వ్రాసిన లేఖల్లో కేంద్రం పేర్కొన్నది.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స అనంతరం ఒకవ్యక్తి వ్యాధిగ్రస్తుడయితే ప్రభుత్వ ఖర్చుపై అతనికిపూర్తిగా స్వస్థత చేకూరేవరకూ వైద్య చికిత్స చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఇటువంటి రోగగ్రస్తుల విషయంలో ఎంతయినా సరే ఖర్చు చేయాలని కేంద్రం సూచించింది.

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స అనంతరం ఎవరయినా మరణిస్తే అవ్యక్తి కుటుంబాలకు కనీస రూపాయల ఎక్స్‌గ్రేషియాగానో యాన్ని రక్షణగా చెల్లించాలని, ఈ చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేయకూడదని కేంద్రం తనలేఖలో కోరింది.

మంత్రుల పర్యటన

వి. రంగారెడ్డి

ఆర్థిక శాఖ మంత్రి శ్రీ విడితల రంగారెడ్డి మే 11 న గిద్దలూరు నుండి బయలుదేరి గుంటూరు వెళ్తారు. మరుసటిరోజు హైదరాబాదుకు తిరిగివస్తారు.

కె. వి. కేశవులు

వాణిజ్య, చేనేతశాఖ మంత్రి శ్రీ కె.వి. కేశవులు, మే 11 న కరీంనగర్ నుండి బయలుదేరి వాటికేనపల్లి వెళ్తారు. అతను రాత్రి నిర్మల్ కాగజ్‌నగర్ సందర్శిస్తారు. మరుసటిరోజు రాజధానికి తిరిగివస్తారు.

సర్వసేవా సంఘం జనతాలో భాగస్వామి ఐనట్లు దుబే వివరణ

ఇందోర్, మే 10 (సమాచార్)

సర్వసేవా సంఘం జనతా పార్టీ భాగస్వాములలో ఒకటిగా మారిందని "సర్వోదయ మిషన్" కన్వీనర్ శ్రీ నరేంద్రదుబే అంగీకరిస్తూ, సర్వోదయ కార్యకర్తలు ఆ సంఘం నుండి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు.

సర్వోదయ విచార ప్రచారం కోసం "సర్వోదయ మిషన్" ఇటీవల కొత్తగా ఏర్పడింది.

శ్రీ దుబె నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ ఏకర రాష్ట్రాల ఎన్నికల కమిటీలో సర్వసేవా సంఘం సభ్యులను జనతా పార్టీ అధ్యక్షుడు నియమించడం చూస్తే, అక్కడి రాజకీయ పార్టీలు వచ్చి ఆ సంఘం మరిదా జనతా పార్టీలో ఒక భాగస్వామిగా మారినట్లు తోస్తున్నదని వ్యాఖ్యానించారు.

ఖాదీ కమిషన్ కార్యదర్శిగా రామచంద్రన్

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కార్యదర్శిగా శ్రీ పి. రామచంద్రన్‌ను ప్రభుత్వం నియమించింది.

సమైక్యతా సాధనకు వివిధ భాషల అధ్యయనం అవసరమని సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, మే 10

జాతీయ సమైక్యతా సాధనలో భాష అత్యంత ప్రధానమైన పాత్రను వహించాలని యూనివర్శిటీ గ్రాంట్స్ సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ పి. రామచంద్రరావు నిన్న ఇక్కడి నొక్కి చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మూడవ జాతీయ భాషా సమైక్యతా శిబిరానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ రామచంద్రరావు పై విధంగా చెప్పారు.

వివిధ భాషలను నేర్చుకుని, వాటిలో పరిజ్ఞానాన్ని పొంది ఉన్నట్లయితే ఇతర భాషలను గురించిన అపోహలు తొలగిపోగలవని ఆయన చెప్పారు. వివిధప్రాంతాల మధ్య సమైక్యతను పెంపొందించడానికి హిందీకంటే ఎంతో ప్రధానమైనదని ఆయన చెప్పారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రారంభ సభకు వేలికి అధ్యక్షతవహించారు. ఈ శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులందరూ తెలుగు భాషా సంస్కృతి, వారసత్వాలను గురించి తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ హిందీ, ఇంగ్లీషు, మాతృభాషలను సమగ్రంగా నేర్చుకోవాలని అన్నారు.

ఈ శిబిరాన్ని నిర్వహించడంలోగల లక్ష్యాలను గురించి శ్రీ టి. నరసింహమూర్తి వివరించారు.

తెలుగు భాషా ప్రాముఖ్యాన్ని, జాతీయ కళలను గురించి తెలుసుకోవడంలో విద్యార్థులకు ఈ శిబిరం ఉపయోగపడాలన్నారు.

అసెంబ్లీ ఎన్నికలు

(1వ పేజీ తరవాయి)

శ్రీ ఎల్.కె. యూ సేడిక్కడ సూచించారు.

హిమాచల్‌ప్రదేశ్ లో అన్ని స్థానాలకు జనతాపార్టీ పోటీ

హిమాచల్‌ప్రదేశ్‌లో అన్ని అసెంబ్లీ స్థానాలకూ జనతాపార్టీ పోటీ చేస్తుంది.

జనతాపార్టీ హిమాచల్‌ప్రదేశ్‌కు సంబంధించిన నిన్న ఢిల్లీలో జరిగిన అత్యవసర సమావేశంలో పై మేరకు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అభ్యర్థులను ఖరారు చేసే విషయమై ఈనెల 13.14 తేదీలలో సిమ్లాలో రెండు రోజుల సమావేశం జరపడానికి కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఎన్నికల సర్దుబాట్లు

పశ్చిమ బెంగాల్‌లో విధానసభ ఎన్నికలలో జనతా పార్టీ మార్క్సిస్టుపార్టీ నాయకత్వానగల వామపక్ష పార్టీల మధ్య జేవరతుగా ఎన్నికల సర్దుబాట్ల విషయమై చర్చ జరుగుతుందని జనతాపార్టీ కార్యదర్శి శ్రీ మధులిమాయే నిన్న ఢిల్లీలో పత్రికల వారికి చెప్పారు.

ఇదేవిధంగా బీహార్‌లోకూడామార్క్సిస్టు పార్టీతోను, జస్టిస్ పిరర్డ్ నాయకత్వానగల లోక్‌దళ్‌పార్టీతోను జనతాపార్టీ ఎన్నికల సర్దుబాట్లు చేసుకుంటుంది.

అఖిలభారత హిందూమహాసభ

న్యూఢిల్లీ: గెలవడానికి అవకాశంగల అన్ని రాష్ట్రాల విధానసభలకు అభ్యర్థులను నిలబెట్టడానికి అఖిలభారతహిందూమహాసభ నిర్ణయించింది. నిన్న జరిగిన మహాసభకార్యవర్గసమావేశంలో ఈమేరకు నిర్ణయంతీసుకున్నారు.

200 స్థానాలకు ఆర్.పి.ఐ. పోటీ

వచ్చేనెల ఎన్నికలు జరుగనున్న అన్ని రాష్ట్రాల విధానసభలకు 200 స్థానాలకు పోటీ చేయడానికి నిర్ణయించినట్టు భారత రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎస్. గవాయ్ నిన్న ఢిల్లీలో పత్రికా విలేకరులకు చెప్పారు.

కాంగ్రెస్‌తో చేసుకునే ఎన్నికల సర్దుబాటువల్ల ఈ స్థానాలసంఖ్య తగ్గవచ్చునని ఆయన చెప్పారు. ఎన్నికల సర్దుబాటు విషయమై కాంగ్రెస్ నాయకులతో చర్చలు ప్రారంభించినట్టు ఆయన తెలియజేశారు.

200 నామినేషన్లు

పానాజీ: గోవా విధాన సభకుగల 30 స్థానాలకు 200 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇక్కడ జూన్ 1న ఎన్నికలు జరుగుతాయి.

అధికార మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ, కాంగ్రెస్, జనతాపార్టీలతోపాటు పెక్కుమంది ఇండిపెండెంట్లు ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

యువతకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ: 35 సంవత్సరాలలోపు వయస్సుగల యువకులకు కనీసం 30 శాతం స్థానాలను కేటాయించాలని జనతాపార్టీ యువజన విభాగం నిన్న పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు వ్రాసిన లేఖలో విజ్ఞప్తిచేసింది.

గత పార్లమెంటు ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌పార్టీని విడాయించి జనతాపార్టీలో చేరగోరుతున్న 26 మంది కాంగ్రెస్ శాసన సభ్యులకు జనతా టిక్కెట్లు ఇవ్వరాదని నిర్ణయించినట్టు ఒరిస్సా జనతాపార్టీ ఎన్నికల సంఘం నిన్న వెల్లడించింది.

విధాన సభకు గల 147 స్థానాలకుగాను జనతాపార్టీ టిక్కెట్లను కోరుతూ 4 వెల దరఖాస్తులు వచ్చినట్టు ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ బిజూపట్నాయక్ నిన్నటుపత్రికా విలేకరుల వారితో మాట్లాడుతూ చెప్పారు.

విశాఖ కార్బైడ్స్ కర్మాగారం మూడుదశలలో విస్తరణ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, మే 10

హిందూస్థాన్ పెట్రోలియం రసాయనాల సంస్థ ఆర్థిక వ్యవహారాల మాజీ సలహాదారు శ్రీ దండారిని ఇక్కడి కార్బైడ్స్ ఇండియా అధ్యక్షులుగా నియమించారు.

అవుటర్ హార్బర్ నిర్మాణానికి సంబంధించిన బృహత్ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం త్వరలో ఇక్కడి ఆయిల్ రిఫైనరీని నిర్మించడానికి చర్చలు తీసుకోవాలని నేవు అధికారులు. కార్బైడ్స్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ రిఫైనరీ నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

ఈ రిఫైనరీవల్ల నేవునుండి విమానరవాణాకి నేరుగా పైపులైన్లద్వారా విమాన రవాణా చేయడానికి వీలవుతుంది.

ఇండియన్ ఆయిల్ కంపెనీ మూడుకోట్ల రూపాయల ఖర్చుతో ఈ పైపులైన్ నిర్మించవలసి ఉంటుంది.

భారత నౌకా రవాణాసంస్థ కాంచన గంగ, కాయిల్ అనే రెండు భారీ రవాణా నౌకలను కొనుగోలు చేసింది.

అవినీతి నిరోధక చట్టం కింద ఇద్దరు అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మే 10

ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులను అవినీతి నిరోధక చట్టం కింద అరెస్టు చేసినట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీ ఎం. రాజారావు తెలిపారు.

ఆళ్ళగడ్డ మండలం పరిధిలోగల ఎత్తిపోతల పథకం పనులు చేపట్టిన కాంట్రాక్టరు నుండి లంచం తీసుకుంటుండగా ఇద్దరు ఉద్యోగులు పట్టుబడ్డారని ఆయన తెలిపారు.

సర్వోదయ పత్రికలు ఇకపై ఇంగ్లీషులో

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

సర్వోదయ పత్రికలు ఇకపై ఇంగ్లీషులో వెలువడుతాయని సర్వోదయ మిషన్ కన్వీనర్ శ్రీ నరేంద్రదుబే తెలిపారు.

ఇప్పటివరకు సర్వోదయ పత్రికలు హిందీలో వెలువడుతున్నాయి. ఇకపై ఇవి ఇంగ్లీషులో వెలువడుతాయి. ఇవి ప్రధానంగా విదేశాలలో పంపిణీ అవుతాయి.

కార్బైడ్స్ చమురుశుద్ధి కర్మాగారాన్ని మూడుదశలలో విస్తరిస్తారు.

శుద్ధిచేయడానికై బొంబాయి హైనుండి ప్రతిరోజూ రెండువేలా నలభై బారెల్ ముడిచమురు అందుతుందని భావిస్తున్నారు. బొంబాయి హై ఉత్పత్తిలో సరిగా సగం ఇక్కడి కార్బైడ్స్ కర్మాగారాన్ని విస్తరిస్తారు. కర్మాగారం రోలింగ్ విస్తరణ కార్యక్రమం ప్రారంభమైనది.

కార్మికులతో డ్యాటుంకై ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

బెంగుళూరు, మే 10 (సమాచార్)

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కార్మికులు, యజమానులు సహకరించాలని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ విజ్ఞప్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ సంఘ సమావేశంలో మాట్లాడుతూ దారిద్ర్యం, నిరుద్యోగం, పెరిగిపోతున్న ధరలు గ్రామాలలో ప్రాథమిక సౌకర్యాలలోపం మొదలైన సమస్యల్ని ఈ నాడు దేశం ఎదుర్కొంటుందన్నారు. దాదాపు రెండున్నర లక్షలగ్రామాలలో ప్రాథమికావసరమైన నీటి సరఫరాలేదని ఈ సమస్య ముందు పరిష్కరించాలన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీ పరిపాలనా పద్ధతంగా ఇటీవల ధరలు బాగా పెరిగాయని ఒక్కదినంలో ధరలుపెరుగుదలను ఆపడం అసాధ్యమని అయితే ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం అవసరమైనచర్యను తీసుకుంటుందని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

ప్రసాదరావు కుటుంబానికి 50వేలు విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

పెద్దపేరియల్ కాల్పుల సంఘటనలో మృతిచెందిన యు. ప్రసాదరావు కుటుంబానికి అదే కాల్పుల సంఘటనలో ప్రాణం కోల్పోయిన ప్రసాదంపంచి కొడ్డిలో తప్పించుకున్న డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

కాల్పులలో తగిలిన గాయాలకు అనుపత్రిలో చికిత్సపొంది విడుదలైన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాను, తన కుటుంబసభ్యులు శ్రీ ప్రసాదరావు మృతికి తీవ్రంగా విచారించామని శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

1975లోజరుపబడిన వెంకటనరసయ్య హత్య గురించి ప్రస్తావిస్తూ ఆ కేసులో తాను పిందితుడని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకాదని శ్రీ రాజశేఖరరెడ్డి తెలియచేశారు.

హతుని భావ వెంకటసుబ్రహ్మణ్యం ఈహత్యకు కుట్రపన్నాడనీ, ఇదుపురి భాగస్వామ్యంలోగలసంస్థ గనుల త్రవ్వకం కార్యకలాపాలను నిలుపుదల చేయడానికి ప్రయత్నించి విఫలుడై అతడీ హత్యకు కుట్రపన్నాడని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

నిర్బంధడిపాజిట్ కిస్తులు పి.ఎఫ్‌లో జమకట్టడంపై విమర్శ

మద్రాస్, మే 10 (సమాచార్)

నిర్బంధ డిపాజిట్ పథకాన్నిరద్దుచేస్తూ ఈ పథకం క్రింద ఉద్యోగులకు రావలసిన బకాయిలను ప్రావిడెంట్‌ఫండ్‌అకౌంట్ ఉన్న వారికి ఆ అకౌంట్లలో జమకట్టాలనీ, ఇతరులకు నగదు రూపంలో చెల్లించాలనీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా గైకొన్న నిర్ణయాన్ని ఐ.ఎన్.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం విమర్శించారు. ఈ చర్య కేంద్రప్రభుత్వ వివక్షత దృష్టికి నిదర్శనమనీ పార్టీ వర్గాలకు విరుద్ధమనీ ఆయన అన్నారు. ఈ మేరకు నేడిక్కడ ఆయన ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నగదు రూపంలో ఈ బకాయిలను చెల్లిస్తారని ఆశించిన కార్మికులు ఈ నిర్ణయం వల్ల నిరాశ చెందుతారని ఆయన పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ఈ విషయమై తుదినిర్ణయం గైకొనే ముందు కార్మిక సంఘాలవారుకలుసుకుని సంప్రదించక పోవడం విచారకరమనికూడా శ్రీరామానుజం అన్నారు.

రాష్ట్ర కార్మిక నాయకుల అసంతృప్తి

హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధకార్మిక సంఘాలు నిర్బంధ డిపాజిట్ పథకం రద్దు నిర్ణయం పట్ల హర్షం ప్రకటించాయి. ఐతే పథకం క్రింద ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను నగదురూపంలో చెల్లిస్తామని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి, జనతాపార్టీ నాయకులు చేసిన వాగ్దానాలు, విడుదలగా వాటిని ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్లలో జమకట్టాలని నిర్ణయించినందుకు వారు అసంతృప్తి వ్యక్తపరచారు.

రాష్ట్రసిద్ధుల్ప్రతిబోర్డుకుచెందిన తెలంగాణా నాన్‌గెజిటెడ్ అధికారుల కేంద్రీయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ సింగ్ ప్రభుత్వ నిర్ణయానికి హర్షం ప్రకటిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఐతే విద్యుద్వ్యక్తిబోర్డు ఉద్యోగులు, వాటర్ వర్క్సు ఉద్యోగులు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌ని ఢిల్లీలో కలుసుకున్నప్పుడు ఆయన ఇచ్చిన హామీ మేరకు బోనస్ విషయమై కార్మికుల ప్రయోజనాల రక్షణగాంగా త్వరలో నిర్ణయం గైకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వోద్యోగుల జాతీయ పోరాట కార్యదర్శి శ

ఐబ్బందుల పరిశీలనకు ప్రత్యేక రైల్వే కౌంటర్లు

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

రైల్వే ప్రయాణీకులు, సిబ్బంది నుండి ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించడానికి రైల్వేమంత్రిత్వశాఖ డోనర్, డివిజనల్ స్థాయిల కార్యాలయాలలో ప్రత్యేక కౌంటర్లను ప్రారంభించింది.

తమకు రాబడిన మొత్తాలను ఏరిపక్కన పెట్టాలని కోరుతూ సాధారణంగా ప్రజల నుండి ఎక్కువ ఫిర్యాదులు వస్తాయని రైల్వే మంత్రి శ్రీ మధుదండావతే నేడు "సమాచార్" విలేకరితో అన్నారు.

రిజర్వేషన్లలో, ఇతర వివిధ రంగాలలో జరుగుతున్న అక్రమాలను, అవినీతిని రైల్వే ప్రయాణీకులు మంత్రి దృష్టికి తెచ్చారు.

ప్రయాణీకులు చేసిన ఎలు విజ్ఞప్తులలో నూతన రైళ్ళు ప్రవేశ పెట్టాలని నూతన రైలు మార్గాలు నిర్మించాలని, అదనపు హాల్టులు ప్రవేశ పెట్టాలని, రైళ్ళలో విస్తృత సౌకర్యాలు కల్పించాలని మొదలగునవి ఉన్నాయని శ్రీ దండావతే తెలిపారు.

అత్యవసర పరిస్థితిలో కలిగిన సాధింపు చర్యలను గురించి, బదాయిల పరిష్కారం, ప్రమోషన్‌లలో అక్రమాలు, అధికార అవినీతి, బంధుప్రీతి, పేదింపు చర్యలగురించి సిబ్బంది నుండి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయని మంత్రిఅన్నారు.

మంత్రికి ప్రతిరోజు ప్రయాణీకుల నుండి మూడు వందల ఫిర్యాదులు వస్తున్నాయి. 7 వందల మంది స్వయంగా వచ్చి కలుస్తున్నారు.

సిబ్బంది విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరావడానికి మంత్రి కొన్ని సంఘాలను గుర్తిస్తూ అధికారాలు ఇచ్చారు. జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు లను దృశ్యతన్ని మార్చుకోవాలని శ్రీ దండావతే కోరారు.

ప్రాతినిధ్యాలను స్వీకరించడానికి, వారి సమస్యల సత్వరపరిష్కారానికి శ్రీ దండావతే విస్తృతమైన ఏర్పాట్లు చేసారు.

అధికారి ఆదర్శం

కొట్టాయమ్, మే 10 (సమాచార్)

సామాన్యంగా ముఖ్యమైన పనియా లంటేనే టెలిగ్రామలద్వారా తెలియ జేస్తుంటారు. అవసరమైతే ప్రజలకు టెలిగ్రామలు అందజేయడంలో ఉన్న జాప్యాలు అయినప్పటికి వెనుకటియపల సిన అవసరంలేదని కేరళ విభాగం టెలి కమ్యూనికేషన్ల జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. శ్రీనివాసన్ నిరూపించారు.

కొట్టాయమ్‌కు శ్రీ శ్రీనివాసన్ ఇన్స్పెక్షన్ కోసం వచ్చారు. అక్కడ ఒక ముఖ్యమైన టెలిగ్రాం పడి వుండడాన్ని ఆయన గమనించారు. దాన్ని ఆయ మనమ్ గ్రామానికి పంపవలసివుంది. అయితే మొన్న ఆదివారం కావడం, పైను లేకపోవడంవల్ల ఆయన ఆ టెలిగ్రామను స్వయంగా తనకు పెళ్లినందం దించిన వ్యక్తికి అందజేశారు. ఒకవేళ ఆ టెలిగ్రామం సకాలంలో ఆ వ్యక్తికి అందకపోతే అతను ఎంతో ఇబ్బంది పడి వుండేవాడని ఆయన అన్నారు.

నల్లమడ్డం హత్య కేసులో ఇద్దరికి 4ఏండ్ల జైలుశిక్ష

ఎల్లారెడ్డి, మే 10 (స్వ.వి.)

ఎల్లారెడ్డితాలూకా నల్లమడ్డం గ్రామానికి చెందిన దాసరి పోచయ్య హత్య కేసులో నిందితులు బెస్తకిష్టయ్య, కాపు శ్రీనివాసులకు నిజామాబాద్ అసిస్టెంటు సెషన్స్‌జడ్జి నాలుగేండ్ల కఠినకైదులూశిక్ష విధించారు.

పరిచేసులో కాపలా ఉండగా ఆయనను హత్య చేసారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారంపోచయ్యభార్యలోనుహాతురులోను వారిద్దరికీఉన్న అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణమని పేర్కొన్నారు.

అంగన్నపేట పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటనరసయ్య కేసు దర్యాప్తు చేసారు.

గుప్తరోగములకు ఉత్తమ సిద్ధవైద్యం. హస్తప్రయోగం, శీఘ్రస్ఖలనము అశక్తనష్టము నపుంసకత్వము అరుదు వ్యాధులకు గ్రేడా॥దేశ్ ముఖ్ (ఎల్. ఎ. ఎం. ఎస్ ఆయుర్వేద ఆచార్యులు) సంప్రదించండి. నరములు బలహీనత ఎలక్ట్రిక్ మిషనులో చికిత్స చేయబడును.

సా॥ 9_00_1_00, సా॥ 4_00_8_30 వరకు

రూప్ క్లినిక్

సల్‌పాడ్‌టాకీస్ ప్రక్కన, బొంబాయి స్వీట్స్, పక్కి అంతస్తు, సుల్తాన్‌బజార్, హైదరాబాద్, ఆదివారం కూడా తెరచివుంటుంది.

జలగం రాజీనామా ఆమోదానికై ఇంద్రసేన్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 10

ముఖ్యమంత్రి పదవికి జలగం వెంగళరావు రాజీనామను కాంగ్రెస్ పార్టీ ప్రయోజనార్థమై, వెంటనే ఆమోదించాలని అఖిల భారత యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఎ.ఐ.సి.సి. సభ్యుడు అయిన శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి అన్నారు.

శ్రీ వెంగళరావు స్థానంలో కొత్తనాయకుని ఎన్నిక ప్రజాస్వామిక పద్ధతిలో జరగాలని నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ ఆయన కోరారు.

ముఖ్యమంత్రి రాజీనామను ఒక నెల ఆమోదించనట్లయితే యువజనులలో, ముఖ్యంగా తమ సభ్యులలో నిస్పృహ ఏర్పడగలదని శ్రీ ఇంద్రసేనారెడ్డి అభిప్రాయపడ్డారు.

చైనా ఆర్థిక వ్యవస్థ పటిష్టతకై హువా విజ్ఞప్తి

పెకింగ్, మే 10 (ఎ.పి.పి.)

చైనా యుద్ధానికి సన్నద్ధంగా ఉండాలని చైర్మన్ హువా కువా-ఫెంగ్ నిన్న ఇక్కడ పరిత్రమలపై జరిగిన జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ చెప్పారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కేవలం ఆర్థికపరంగా కాకుండా రాజకీయంగా దేశం శక్తివంతం కావడానికి చైనా ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచాలని హువా ప్రకటించినట్టుగ్యూచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

సామ్రాజ్య వాదం, సామ్య వాదంతో కూడిన సామ్రాజ్యవాదం స్వతస్సిద్ధంగా పరస్పరం పోరాడుతున్నాయని అమెరికా-రష్యా పేర్లను ప్రస్తావించకుండా హువా చెప్పారు.

తొలుత రక్షణ మంత్రి, పార్టీ ఉపాధ్యక్షులు మార్షల్ ఎచిన్ - ఇంగ్ మాట్లాడుతూ త్వరలోనే ప్రపంచదేశాల మధ్య పోరాటం చెలరేగ గలదని హెచ్చరించారు. రక్షణ పాటవాన్ని పటిష్టం చేయడానికి నిర్విరామంగా కృషి చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

నర్సుల వేతనాల హెచ్చింపుపై పరిశీలనకు రాజమల్లు హామీ

హైదరాబాద్, మే 10 (ఎ.ఎస్.ఎస్.)

గాంధీ జ్ఞానమందిరంలో ఇటీవల జరిగిన హెల్త్‌విజిటర్లు నర్సుల సంఘం సమావేశానికి ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

వాళ్ళినేటర్లు, హెల్త్‌వర్కర్లుగా పని చేసే శ్రీ పురుష ఉద్యోగులలో పురుషులకు ప్రమోషన్‌లుఇచ్చి వై ఆదికార్లుగా నియమిస్తున్నారని సమావేశంలో పలువురు ఆరోపించారు. ఈ వివక్షతలు తొలగించాలనీ, వేతనాలు హెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. యూనిఫారం దుస్తులకిస్తున్న ప్రత్యేక భత్యాన్ని హెచ్చించాలనీ, సర్వీసులు క్రమబద్ధం చేయాలనీ నర్సులు విజ్ఞప్తి చేశారు.

వారి విజ్ఞప్తుల విషయమై పరిశీలన జరుపగలమని శ్రీ రాజమల్లు హామీఇచ్చారు.

రాష్ట్ర హెల్త్ విజిటర్లు నర్సుల సంఘం సభ్యులు 1977_78 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీమతి జి. సరోజిని, ఉపాధ్యక్షులుగా శ్రీమతి డి. తులసి, శ్రీమతి కె. త్రిజ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఖాజామొయినుద్దీన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీమతి కె. కృష్ణవేణి, సహాయ కార్యదర్శిగా శ్రీమతి దేవసేన, కోశాధికారిగా శ్రీమతి కళావతి బాల ఎన్నికయ్యారు. ఏడుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, ఏడుగురు కార్యవర్గసభ్యులు కూడా ఎన్నికయ్యారు.

వాణిజ్య భూమి

హైదరాబాద్, మే 10

రాష్ట్రంలోని టోకు మార్కెట్లలో వివిధ దినుసుల ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌ధరలు నేటివి కాగా జిల్లా మార్కెట్లకు సంబంధించినంతవరకు విన్నటివరకు ఇవ్వడం జరిగినది.

పప్పు

ఖమ్మం: మసూరి 111 హంస 90_25
పాలసన్నాలు 85
బాదేపల్లి : హంస 88 బుడమలు 87_40

బియ్యం

హైదరాబాద్:
1సరకం కిలిడీలు 220
2వ రకం కిలిడీలు 210
1వ రకం మసూరి 195
2వ రకం మసూరి 192
అక్కులు 167

జొన్నలు

హైదరాబాద్: తెల్లవి 135, పచ్చవి 110
ఖమ్మం తెల్లవి 85 పచ్చవి 102_80

మొక్క జొన్నలు

హైదరాబాద్ స్థానికం 109
ఖమ్మం 95

రాగులు

హైదరాబాద్ 104
బాదేపల్లి 103

గోధుమలు

హైదరాబాద్ పర్‌బతీ 154

పప్పులు

కందులు

హైదరాబాద్: 239
ఖమ్మం 246_75

మినుములు

హైదరాబాద్ 245
ఖమ్మం 270_25

పెసలు

హైదరాబాద్ 210
ఖమ్మం 185

సెనగలు

హైదరాబాద్ 167
ఖమ్మం 158

ఉలవలు

హైదరాబాద్ 120

వేరుసెనగ కాయలు

హైదరాబాద్ కొత్తవి 310
ఖమ్మం 309_20
బాదేపల్లి 290 05

ఆముదాలు

హైదరాబాద్ 277
ఖమ్మం 268_25

నువ్వులు

హైదరాబాద్ 185

మిరపకాయలు

హైదరాబాద్ సన్నవి 755
ఖమ్మం సన్నవి 252

పసుపుకొమ్ములు

హైదరాబాద్ గుంట్రనివి 680

ఉల్లిగడ్డలు

హైదరాబాద్ 50

ధనియాలు

హైదరాబాద్ 625

చింతపండు

హైదరాబాద్ 280

బెల్లం

హైదరాబాద్:
కాడేపల్లిగూడెం రకం 215
మెదక్ రకం 171
నిజామాబాద్ రకం 178
కలకత్తా అస్సాం బాటమ్ 220

కూరగాయలు

హైదరాబాద్:
ఆలుగడ్డలు కిలో 1_55 టమాటాలు 1_15
బెండకాయలు 1_25 వంకాయలు 0 75
పచ్చిమిర్చి 1_75

పండ్లు

హైదరాబాద్:
అరటిపండ్లు గెల స్థానికం 11
పచ్చ అరటిపండ్లు 14
మామిడిపండ్లు రసాలు పండ 140

అవిల్

మహారాజా రకం (పండ) 90
రాయల్ రకం (పండ) 140

గ్రుడ్లు

హైదరాబాద్: డజను 3_60

నూనెలు

హైదరాబాద్:
వేరుసెనగనూనె (క్వింటాలు) 880
ఆముదం (క్వింటాలు) 630
నువ్వులనూనె (క్వింటాలు) 1100

బంగారం ధర

బొంబాయి మార్కెట్‌లో
నిండి ధర 1272
బంగారం ధర 626

గనికార్మికులకు వైద్యసహాయ కల్పనకు అధిక ప్రాధాన్యత

కొత్తగూడెం, మే 10 (సమాచార్)

సింగరేణి బొగ్గు గనులల్లో పనిచేస్తున్న వేలాది కార్మికుల సౌకర్యార్థం అనేక ఆస్పత్రులను వివిధ చోట్ల ఏర్పాటు చేశామని, వారికి వైద్యసహాయం అందజేసేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని సింగరేణి బొగ్గు గనుల చైర్మన్ శ్రీ టి. ఎన్. రామన్ విన్నవించారు. వెంకటేశఖని కాలనీలో ఒక నూతన ఆస్పత్రికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. వెంకటేశ ఖని ప్రాంతంలో నివసించే దాదాపు మెయ్యికార్మికుల కుటుంబాలకు ఈఆస్పత్రి మూలంగా వైద్యసహాయం అందజేసే అవకాశముంది.

దాదాపు కోటి రూపాయల వ్యయంతో గోదావరిఖని, రామగుండం ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో ఒక ఆస్పత్రిని త్వరలో ప్రారంభించనున్నట్టు శ్రీ రామన్ తెలియజేశారు.

సభకు అదనపు జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు. డాక్టర్ మోహన్‌రావు స్వాగతం చెప్పారు. శ్రీ ఆర్. డి. శర్మ వందన సమర్పణ చేశారు.

తగాదాలో అడ్డు వచ్చిన వ్యక్తి హత్య

కర్నూలు, మే 10 (సమాచార్)

ఒక యువకుడు తనతండ్రిని రోకలితో మోది, అడ్డు వచ్చిన ఒక పాడుగువ్యక్తిని కూడా కొట్టగా అవ్యక్తి చనిపోయిన సంఘటన కర్నూలుజిల్లా మద్దికెర గ్రామంలో జరిగినట్లు పోలీసులద్వారా తెలుస్తున్నది.

వెంకట్రామారెడ్డి అనే యువకుడికి తనతండ్రి రంగారెడ్డితో ఏదోవిషయమై వాగ్వివాదం జరగగా రోకలితో తండ్రిని కొట్టినట్లు. వెంకటరాముడు అనే పాడు గుంటవ్యక్తి అడ్డురాగా అతనిని కొట్టినట్లు పోలీసులు చెప్పారు. అదేమాటలవల్ల వెంకటరాముడు అస్పత్రిలో మరణించాడు.

పోలీసులు హత్యకేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు.

జంపాల ప్రసాద్‌మృతిపై విచారణకు నిజామాబాద్ సభ అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మే 10

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి శ్రీ జంపాల చంద్రశేఖర ప్రసాద్ మృతిపై న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ తేది 26 తేదీన ఇక్కడ జరిగిన శ్రీ ప్రసాద్ స్మారక సభలో తీర్మానించారు. సభకు శ్రీ ప్రసాద్ స్మారక కమిటీ చైర్మన్, న్యాయవాది శ్రీ పి. వి. రాజ్ గణేశ్ అధ్యక్షత వహించారు.

నిజామాబాద్ జిల్లాలోని మెహందలనే గ్రామం శ్రీ ప్రసాద్ స్వస్థలం. 23 సంవత్సరాల వయస్సులో అన్యాయంగా పోలీసుల కాల్పులకు బలైపోయాడని శ్రీ రాజ్‌గణేశ్ తమ ప్రసంగంలో ఆరోపించారు. అత్యవసర పరిస్థితి కాలంలో మాజీ విద్యార్థి పరిషత్తు సభ్యుడు, శ్రీ నీలంరామచంద్రయ్యతో పాటుగా శ్రీ ప్రసాద్‌ను పోలీసులు 1975, నవంబర్ 26 తేదీన విజయవాడలో అరెస్టు చేశారని శ్రీ రాజ్‌గణేశ్ చెప్పారు. ఆంధ్రాత ప్రసాద్‌ను చిత్రహింస పెట్టి చివరికి ఖమ్మం జిల్లా ఇల్లెందు అడవుల్లో కాల్చి చంపి ఎదురు కాల్పుల్లో మరణించినట్లు పోలీసులు ప్రకటించారని శ్రీ రాజ్ గణేశ్ తమ ప్రసంగంలో ఆరోపించారు.

అత్యవసర పరిస్థితిలో దాదాపు 360 మందిని కాల్చి చంపారని ప్రముఖ న్యాయవాది శ్రీ బొజ్జాకారకం ఆరోపించారు. ఈ కాల్చిచంపడంలో గర్నిజీ శ్రీలన్న విదక్షిణ కూడా చూపలేదని ఆయన ఆరోపించారు. ఈ విధంగా మరణించిన వారిలో శ్రీ జంపాల చంద్రశేఖర ప్రసాద్ కూడా ఒకరని ఆయన అన్నారు.

ప్రభుత్వ అన్యాయాలను అక్రమాలను ఎదిరించి ఉద్యమాలు నడపడం అనేది శ్రీ ప్రసాద్ నేరమైతే అతన్ని కాల్చిచంపకుండా అతని నేరాలపై కోర్టులో విచారణ జరిపించి వదలి వుండేదని ఆయన అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన కోరారు. శాంతి భద్రతల పేరిట హత్యాకాండలను, మారణహోమాన్ని జరుగకుండా జనతా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అత్యవసర పరిస్థితిలో నిజామాబాద్‌కు చెందిన శ్రీ కుమార్ అనే క్రేజీ యూనియన్ నాయకుడ్ని కూడా కాల్చి చంపారని శ్రీ బొజ్జాకారకం ఆరోపించారు.

ప్రభుత్వం మారినంత మాత్రాన పరిపోదు. మొత్తం వ్యవస్థలో మార్పుకోసం ప్రయత్నించాలని శ్రీ జ్వాలాముఖి అన్నారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తండ్రి శ్రీ నాగేశ్వరరావు తమ కుమారుడి గురించిన కొన్ని పాతజ్ఞాపకాలను ఆత్రుతనయనాలతో వివరించారు.

జనతాపార్టీ నాయకులు శ్రీయుతులు జి. హరి, నర్సారెడ్డి, రమేశ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. శ్రీ మధు, శ్రీ సలంద్ర, శ్రీ ఎ శంకర్ ప్రభృతులు ప్రసాద్‌ను సంస్మరిస్తూ గేయాలు చదివి వినిపించారు.

రామదుర్గంలో పాత నాణేలు లభ్యం

(ఆంధ్రభూమి విలేకరి)

అదోని, మే 10

ఆలూరుతాలూకా రామదుర్గంగ్రామంలో ఇటీవల శ్రీ చిన వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి గృహనిర్మాణం కోసం పునాదులను త్రవ్వుతుండగా ఒక మట్టి కుండలో 18 విజయనగర రాజుల కాలమునాటి బంగారు నాణేలు, ఒక్కొక్క నాణెం నాలుగు తులాల బరువు ఉన్నది. నిన్నెండునాణేలకు ఒక వైపున జక్కరాయుల పేరు మరోవైపున ఆంజనేయ స్వామి చిత్రం ముద్రించి యున్నాయి. మరో అదునాణేలపై కన్నడ లిపి ఉన్నది స్థానిక పోలీసులు ఈనాణేలను స్వాధీనం చేసుకొన్నారు.

కాంగ్రెసేతరులకు అమృతరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, మే 10

కాంగ్రెస్ పార్టీ నుండి వైదొలగిన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈపార్టీలో చేరి అఖిల భారత స్థాయిన పార్టీని బలపరచాలని కోరుతూ కాచిగూడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ డి. అమృతరెడ్డి ఇటీవల ఒక ప్రకటనలోనూ

సింగర్

ఇస్తున్నది

నగదు డిస్కౌంట్లు

మెరిట్* సూయింగ్ మెషీన్ల మీద

రూ.25 నుండి రూ.125 వరకు

రొఖ్ఖమునకు కొన్నప్పుడు

ఒక మెరిట్* సూయింగ్ మెషీను కొనండి. రూ. 25 నుండి రూ. 125 వరకు మీరు ఎన్నుకున్న మెషీను మీద నగదు డిస్కౌంటు రొఖ్ఖమునకు కొని పొందండి.



లేక

120 రోజులలో చెల్లించండి.

—ఆదనంగా ఏమీ చెల్లించక్కర్లేకుండా (మీరు చెల్లించవలసింది లిస్టులో గల ధర మాత్రమే)

మరో సదుపాయం: ప్రతివారికి అందుబాటులో సులభవాయిదాల సౌకర్యం.

ఈ సదుపాయం కాస్త కాలానికే పరిమితం

వెంటనే మీకు దగ్గరలోగల సింగర్ షాపునుగాని, డీలర్నిగాని సంప్రదించండి.

మీకు ఎల్లప్పుడు సింగర్ ఆయిల్, సింగర్ సూదులు, సింగర్ కత్తెరలు, సింగర్ విడిభాగాలు మాత్రమే కొనండి.

* సింగర్ కంపెనీ ట్రేడ్ మార్క్.

CHAITRA-SM-202 TEL

అమోదిత సింగర్ డీలర్లు: జి. ఎమ్. పాయాలి అండ్‌సన్స్, సుల్తాన్‌బజార్, హైదరాబాద్; సి. ఎమ్. శర్మ అండ్ కంపెనీ 5_8_582 ఆబిడ్‌రోడ్, హైదరాబాద్; బాలాజీ కమర్షియల్ కార్పొరేషన్, చిక్కడపల్లి, హైదరాబాద్; కాన్స్యూమర్ ఇన్‌వెస్ట్‌మెంట్ 3_4_567 ప్రేమ్‌మందిర్, నారాయణగూడ, హైదరాబాద్, వెంకటాయ్ ఎంటర్ ప్రైజెస్, నల్లకుంట పోస్టాఫీసువద్ద, హైదరాబాద్ డి. సోమరావు అండ్ కంపెనీ, 50 ఎమ్. జి. రోడ్, సికింద్రాబాద్, శ్రీ దనలక్ష్మీ ఎంటర్ ప్రైజెస్, చంద్రలోక్ కాంప్లెక్స్ 111, ఎమ్ జి.రోడ్, సికింద్రాబాద్, అబ్దుల్‌రహమాన్ అండ్ సన్స్, ఎస్. వి. ఎస్. రోడ్, వరంగల్, శ్రీ తిరుమల ఎలక్ట్రానిక్స్ న్యూ బస్‌స్టాండ్ ఎదుట, మహబూబ్‌నగర్, నైనీ ఏజన్సీస్, దేవిరోడ్, విజయవాడ, మోహనీ ఎంటర్ ప్రైజెస్, న్యూ మల్లికార్జున మోహన్‌టాకీస్ చౌరస్తా, నిజామాబాద్.

తల నొప్పా?

సత్వర నివారణకు శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ తీసుకొనండి.

అనాసిన్ ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను ఎక్కువగా కలిగియున్నది. తలనొప్పి, పూల మూలంగా కలిగే నొప్పులు, బాధలు, తలనొప్పి, పిపునొప్పి, రండరాల నొప్పి మరియు వంటి నొప్పులకు బాగా పని చేస్తుంది.

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి.

A-19-3776 Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

అలీగఢ్ గ్లాక్సో ఫ్యాక్టరీ లాకౌట్

న్యూఢిల్లీ, మే 10 (సమాచార్)

ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో గ్లాక్సో లేబరేటరీ సంస్థకు చెందిన బిస్కట్ల ఫ్యాక్టరీలో ఈ నెల 6 నుండి లాకౌట్ ప్రకటించినట్టు గ్లాక్సోసంస్థ నేడొక ప్రకటనలో తెలియజేసింది.

ఫ్యాక్టరీ కార్మికులు చట్ట విరుద్ధంగా పని ఆపు చేసి సమ్మెకు దిగుతున్నారని, క్రమశిక్షణారహితంగా వ్యవహరిస్తూ ఫ్యాక్టరీ సాధనసామగ్రికి నష్టం కలుగజేసే ప్రమాదం కానవస్తున్నదనీ వారు ఆరోపించారు.

గోపిడి గంగారెడ్డి గృహంలో చోరీ

(ఆంధ్రభూమి విలేకరి)

బోథ్, మే 10

ఆదిలాబాద్‌జిల్లా జనతాపార్టీ నాయకుడు శ్రీ గోపిడి గంగారెడ్డి గృహంలో 9వ తేదీ చోరీజరిగింది. ఈ చోరీ జరగటంవలన 8 తులాలబంగారం, వెయ్యిరూపాయలనగదు ఒక ట్రాన్సిస్టర్, సూట్‌కేసులు పోయినాయని శ్రీ గోపిడి గంగారెడ్డి తెలిపారు. చోరీచేయటానికి వచ్చినవారు తమఇంటిపై రాళ్ళు విసిరినారని గ్రామస్థులను తరుమగొట్టినారని ఆ సమయంలో తాముఇంట్లోలేమని ఆయన తెలిపారు.

గుజరాత్ సేవింగ్స్

కుటుంబ లాభదాయక పథకము

మా తిరుమల గ్రూప్‌లో చేరండి

తిరుమల పనిచేయు విధానము :

మీరు చేయవలసినవల్లా మొదటి నెల రు: 20/- తర్వాత 20 నెలలకు ప్రతి నెల రు. 20/- ఆపైన 22వ నెలకు రు. 10/- లను చెల్లించటమే. వెంటనే మీకు నంబరు గల పాస్ బుక్ లభిస్తుంది.

ఆ నెంబరు 60 నెలల గడువుపథకం పూర్తయింత వరకు మీ పేరిటనే ఉంటుంది.

సమోదు అయిన సభ్యులందరికిని 16" హ్యాండ్ బ్యాగ్ ఉచితము

మీరు గెలువకున్ననూ గెలిచినట్లే!

ఏ సభ్యుడైనను ఏ బహుమతిని పథకము పూర్తయింతవరకు గెలుచుకొని పథకమున వారు పొదుపు చేసిన సొమ్ముతోబాటు ప్రత్యేక బోనసుగా రు. 200/- లభిస్తాయి.

రు. 500/-అంతకుపై బహుమతిని గెలుచుకొన్న సభ్యులకు వారి పొదుపు సొమ్ముకు మూడింతలకు పైగా బహుమతి లభిస్తుంది.

ఏజెంట్లు కావలెను – ఫుల్ – పార్ట్ టైమ్ – ఆకర్షణీయమైన కమీషను – బోనసుపైన

సమీపంలోని ఏ శాఖనైననూ కలవండి లేదా

గుజరాత్ సేవింగ్స్

5-1-751, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాదు-500001,
ఫోన్: 53706 లేదా
కోటవారిబిల్డింగ్స్, బీసెంట్‌రోడ్, గాంధీనగర్, విజయవాడ-3
ఫోన్ : 72152

బాలాజీ

గ్రూపు ప్రథమ డ్రా

1977 మే 16వ తేదీన జైన్‌భవన్, ఎడెన్ బాగ్, రాంకోఠి, హైదరాబాద్ నందు సా. 5 గంటలకు జరుగును. సభ్యులను, ఏజెంట్లను

ఆహ్వానిస్తున్నాము

19వ సంయుక్త వారం



బసంత్ — ఎయిర్ కండిషన్డ్ హైదరాబాద్ 2_30, 6_00, 9_30

ప్యారడైజ్ — సికింద్రాబాద్ 2_45, 6_30, 9_30 (ఆఖరు 2 రోజులు మాత్రమే)

అన్నపూర్ణ — జనగాం | పూర్ణ — కొత్తగూడెం | లక్ష్మి — నల్గొండ

విజయవంతమైన 12వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

సంధ్యన్ — 70 ఎం.ఎం. ఎయిర్ కండిషన్డ్ హైదరాబాద్ | చిత్రాణి — సికింద్రాబాద్
వాక్పతీయ — మల్కాజిగిరి | అంబే — ఖమ్మం | నటరాజ్ — మిర్యాలగూడ | రాధాకృష్ణ — మహబూబ్‌నగర్

విజయవంతమైన 7వ సంయుక్త వారం

దీపక్ — హైదరాబాద్ | రాజేశ్వర్ — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3_15 6_30, 9_30 గం.
రాజేశ్వర్: 2_45, 6_30, 9_30 గం.

రామా — వరంగల్ | సుందర్ — ఖమ్మం | హనుమాన్ — మహబూబ్‌నగర్ | నాగార్జున — మిర్యాలగూడ

శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30
నేడు మరియు రోజు ఆఖరు: 3_00, 6_15, 9_30

శుభోదయం, రంగనాథ్, కాంతారావు, సాక్షి రంగారావు, గుమ్మడి, జయలక్ష్మి, రమాప్రభ

ప్రభాత్ — శ్యామ్ — అంజలి
పరోజ్ — వరంగల్ | వినోదా డీలర్స్ — ఖమ్మం

నేడే చూడండి!
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

సంగం — ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్

విజయవంతమైన 3వ వారం
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

దేశోద్ధారకులు
సెలక్ట్ — బాల్లారం

నేడు 139 వ రోజు!



విజయలక్ష్మి — అమీర్‌పేట
13వ తేదీ నుండి: అప్సర్ — చిలకలగూడ
రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30
తెలంగాణా గీతా ఫిలింస్ (నవయుగ ద్వారా)

అడ్వాన్సు బుకింగ్
మధ్యాహ్నం 12 నుండి 2 వరకు 4 నుండి 6 గంటల వరకు

13_5_77 తేదీ గొప్ప విడుదల!

వి. శాంతారామ్
"ఛాని"
(కలర్ఫుల్ కలర్)
సంగీతం: హృదయనాథ్ మంగేష్కర్
రంజన్, కుమార్, సుషాంత్‌రాయ్, యశ్వంత్‌దత్, ప్రేమకుమార్, గాయ్ కౌమత్, దుర్గాసంగీత్ లవ్‌లీ, దేవ్‌పాండే

V. SHANTARAM'S CHAANI HINDI in COLOR

జమ్రుద్
13 నుండి 15 వరకు రోజూ 4 ఆటలు: 12_30, 3_30, 6_30, 9_30

నేడే చూడండి నేడే చూడండి

సదర్శన్ — 35 ఎం.ఎం. ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ 2_30, 6_15, 9_30
రీగల్ — ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ 2_45, 6_45, 9_30
అలంకార్ — సికింద్రాబాద్ 2_00, 6_00, 9_00
మల్లికాకళామందిర్ — వరంగల్

సుదర్శన్ 35 mm
నేడు మరియు రేపు
రోజూ ఉదయం 11_15 గంటలకు
మరపురాని మనిషి
తా. వి. నాగేశ్వరరావు, మంజుల, రాజబాబు, మీనా రంగారావు.

నేడు 118వ రోజు

యన్.టి.రామారావు...

శాంతి — ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్
నటరాజ్ — అల్వాల్
రోజూ 3 ఆటలు: 1_30, 6_00, 10_00
13_5_77 నుండి:
విజయలక్ష్మి — అమీర్‌పేట

కాకి వాణి

గురువారం
12-5-77

హైదరాబాద్_ఎ
ఉదయం 6_25 మహబూబ్‌నగర్ జిల్లా సమాచార లేఖ 7_15 లలితసంగీతం 8_30 రామనాథ్‌కృష్ణన్: గానం మధ్యాహ్నం 12_05 సంగీతమధుర: జాలమంగళం సోదరీ మణులు: గానం సాయంత్రం 5_15 సంగీత మధుర: నాదమనిబాబ్ రాత్రి 8_00 ఆంధ్ర యాజకులు-నాటిక రవళి: మిల్లర్ 8_15 కవితాస్రవంతి 8_30 పదాలు 8_45 జానపద గేయాలు 9_30 జాతీయ రూపకం 10_00 రామనాథ్‌కృష్ణన్: గానం.

హైదరాబాద్_బి
ఉదయం 9_05కు తిరిగి రాత్రి 9_00 కు చందామామ్సేన్: సారంగి మధ్యాహ్నం 2_50 సుగుడు సంగీత్ అనిత తల్వార్. మబారక్ బేగం. ఎమ్. లియాజి, సంధ్యా ముఖర్జీ రాత్రి 9_30 నైరంగ్.

యువవాణి
ఉదయం 7_10 కర్ణాటక సంగీతం కె జోత్స్న కుమారి: వీణ సాయంత్రం 6_15 కర్ణాటక సంగీతం ఆర్. ఉమాభారతి కె ఆర్. ఉషాభారతి గానయుగళం 7_05 ఎస్ పట్టుయువకవిసమందిలి సభ్యులు: సమర్పించే కదంబ కార్యక్రమం.

విజయవాడ
ఉదయం 6_10 భక్తిరంజని లక్ష్మీనరసింహ స్తోత్రం సప్తగిరి గీతాలు 8_30 తిరిగి మధ్యాహ్నం 12_05కు హోలిడే రాజు: నాదస్వరం మధ్యాహ్నం 2_10 మదురై మణిఅయ్యర్: గానం సాయంత్రం 5_45 ఎద్దుపుసనం 7_15 పండుపిండుల గిరిజన అభివృద్ధి పాడి పరిశ్రమ-నా ఉపవృత్తి పరిచయం. జానపద గేయం అరుతడిపంటలు వి. నరసింహస్వామితో సంభాషణ 8_15 యువవాణి 9_15 ప్రసంగం 10_00 మిష్టర్ హుస్సేన్‌ఖాన్: గానం.

విశాఖపట్టణం
ఉదయం 6_05 భక్తిరంజని దక్షిణామూర్తి స్తోత్రం: కనకదాసు కీర్తనలు మధ్యాహ్నం 1_10 అన్నమాచార్య కీర్తనలు తిరుపతి రామానుజమారి సాయంత్రం 5_45 శ్రీరంగం గోపాలరత్నం: గానం.

కడప
ఉదయం 6_10 భక్తిరంజని అంజనేయ స్తవం రామకర్ణామృతం 7_30 కర్ణాటక సంగీతం ఎన్. రమణి: వీణావుమధ్యాహ్నం 12_05 మదురై మణిఅయ్యర్: గానం రాత్రి 7_15 మనుషులపట్ల ప్రొఫెసర్ జి. ఎన్. రెడ్డి ప్రసంగం 9_30 పండేమాతరం తూనిపాడం తెలుగు ఆనువరణ: కె. హరి నారాయణ. ఆంగ్లమూలం: శ్రీఅరవిందుల్ది.

కావేరీ తీరంలో
వాలి చమురుబావి
న్యూఢిల్లీ, మే 10
కావేరీ తీరంలో కొనడా నివాసుల బృందం తొలిచమురుబావి త్రవ్వకం పూర్తి చేసారు.

అఖరు 2 రోజులు మాత్రమే!
గొప్ప భక్తిరస పద గీతమయ చిత్రం
ప్రకాశ్ ప్రొడక్షన్స్ సమర్పించు
స్వామి అయ్యప్ప
(రంగుల చిత్రం తెలుగులో)
అజంత — సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 3_00, 6_30, 9_30
13వ తేదీ నుండి: సంగం — హైదరాబాద్
శ్రీదేవి అండ్ కంపెనీ ద్వారా విడుదల

నేడే చూడండి
పూర్తి వినోదాన్నిచ్చే గొప్ప యాక్షన్ చిత్రం.

కమల్ — చాదర్‌ఘాట్, హైదరాబాద్
రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30
ఉదయశ్రీ పిక్చర్స్ రిలీజ్

నేడే ఆఖరు రోజు



కా. ఎన్. టి. రామారావు, జయచిత్ర నాగభూషణం, పద్మనాభం.
బాలాజీ — ముషీరాబాద్
రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

Printed and published by T. Chandrasekhar Reddy on behalf of Deccan Chronicle, from 36, Sarojini Devi Road, Secunderabad-500003, Editor: Gora Sastri.

దీపక్
రోజూ ఉదయం 11_15 గంటలకు
నేనే మొనగాణ్ణి
ఎన్. టి. రామారావు, జ్యోతిలక్ష్మి, రాజనాల.

మీరా
నేడు మరియు రేపు
ఉదయం 11_30 గంటలకు
మీ అభిమాన నటుడు ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం చేసిన చిత్రం.
'అగ్గి బరాటా'
ఎన్.టి. రామారావు, రాజశ్రీ, శాంతారావు

నేడే చూడండి
రోజూ 3 ఆటలు 2_30 6_15 9_30

అమర్ — చలకలగూడ

నేడే చూడండి
రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30

నోబుల్ — (పుల్లేపల్లి)

13_5_77 శుక్రవారం
గొప్ప ప్రారంభం!

గోపి
(ఈస్ట్‌మన్ కలర్)
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
దిలీప్‌కుమార్, సైరాబాను, ప్రాణ్, జానీవాకర్, సుహాసినీరావ్, ఓంప్రకాష్
నవరంగ్ — టివోలి
3 ఆటలు: 3_00, 6_15, 9_30

విజయవంతమైన 10వ సంయుక్త వారం!
రోజూ 3 ఆటలు: 2_30, 6_30, 9_30

ముఖ్యగమనిక:- ముందుగా చేసుకొన్న ఏర్పాటు వల్ల 13వ తేదీ శుక్రవారం సంగీత్ (సికింద్రాబాద్)నుండి అజంతా (సికింద్రాబాద్) కు మార్చబడును.



వెంకటేశ — ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ | వీరా — ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్ | సంగీత్ — ఎయిర్ కండిషన్డ్, సికింద్రాబాద్
13_5_77 నుండి:
అజంతా — సికింద్రాబాద్ | భారత్ — మహబూబ్‌నగర్
నవీన్ — వరంగల్ | రాఘవమహల్ — ఖమ్మం | విజయ — నిజామాబాద్
వెంకటేశ్వర — కరీంనగర్ | శకుంతల — ఎయిర్ కండిషన్డ్, మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్:- అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.
"అజంతా" లో నేటి నుండి పై తరగతులకు అడ్వాన్సుబుకింగ్ కలదు.

13_5_77 శుక్రవారం ఉదయం ఆటతో గొప్ప విడుదల!

డి.వి.యస్.ప్రొడక్షన్స్ వారి

జీవితనౌక

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత కె.విశ్వనాథ్ B.Sc. | దర్శకత్వం డి.వి.యస్.రాజు

శుక్ర, శని, ఆదివారాలలో రోజూ 4 ఆటలు;

శాంతి	ప్యారడైజ్	కమల్	వీరా	శోభన
ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్	సికింద్రాబాద్	చాదర్‌ఘాట్, హైదరాబాద్	ఎయిర్ కండిషన్డ్, హైదరాబాద్	దిలాసనగర్
11_00, 2_30, 6_15, 9_15	11_00, 2_30, 6_30, 9_30	11_45, 3_00, 6_45, 9_45	11_30, 2_30, 6_15, 9_15	11_00, 2_30, 6_15, 9_30

కృష్ణకళామందిర్ — వరంగల్ | సుందర్ — ఖమ్మం

ముందుగా మీ సీట్లను రిజర్వు చేసుకోండి: శాంతి: ఉ॥ 11 గంటల నుండి 1 గంట సా॥ 3 నుండి 6 వరకు. కమల్: మ॥ 12 గంటల నుండి 2 గంటల వరకు సా॥ 4 నుండి 6 వరకు. వీరా: ఉ॥ 11 గంటల నుండి 1 గంట సా॥ 4 నుండి 6 వరకు
శోభన, ప్యారడైజ్: అటల నేరలో కలదు.

జనతా పిక్చర్స్ విడుదల